నేటి దినపత్రిక
# సూర్య
ఆదివారం 12 నవంబర్ 2023 పేజీలు 8
గుంటూరు పల్నాడు

దీపావళి టపాకాయల ధరలు తేలుతున్నాయి. గత ఏడాదితో పోల్చుకుంటే ఈ ఏడాది 35 నుండి 40 శాతం రేట్లు ఆన్‌లైన్ వ్యాపారం మొదలుపెట్టారు. దీనివల్ల ఈ ఏడాది పండుకొని జరుపుకోవాలని ప్రజలు జంకి పోతున్నారు. పర్యావరణ అనుకూల టపాకాయలను మాత్రమే కాల్చాలని అధికారులు చెబుతున్నారు. ఇష్టారాజ్యంగా రకరకాల మందులతో తయారు చేసిన టపాకాయలను కాల్చడం వల్ల పర్యావరణకు ముప్పు ఏర్పడింది. గ్రీన్ క్రాకర్స్ ఆదేశాలు కాగితాలకే పరిమితమయ్యాయి. అనేకమంది వ్యాపారులు ఎలాంటి జీఎస్టీలను కట్టకుండా టపాకాయల అక్రమ వ్యాపారానికి ద్వారాలు తీశారు. ఫైర్, పోలీస్,రెవెన్యూ, పంచాయతీ సిబ్బంది ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వస్తున్నాయి...

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

# పేలుతున్న టపాసుల ధరలు





దీపావళి వెలుగులపై టపాసుల ధరలు నీళ్లు చల్లుతున్నాయి. కాకరపువ్వొత్తులు కూడా కొనలేని స్థితికి నెలకొంది. ఈ ఏడాది దీపావళి టపాసుల ధరలు విపరీతంగా పెరిగాయి. దీని వల్ల ప్రజలకు పండగ ఆనందం దూరమవడమే కాదు.. వ్యాపారాలనూ దెబ్బతీస్తున్నాయి. గత కూడా ధరలు పెరిగిన కారణంగా దీపావళి వెలవెలబోయింది. ఈ ఏడాదైనా వెలుగులు కురిపిస్తుందనుకుంటే ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. గతేడాదితో పోలిస్తే అన్ని టపాసుల ధరలు 35నుంచి 40 శాతం వరకు పెరిగినట్లు హోల్‌సేల్ వ్యాపారులు చెబుతున్నారు. కాకరపువ్వొత్తుల పెట్టె కూడా ఈ ఏడాది రూ.80 పెట్టందే రాదని వ్యాపారులు చెబుతున్నారు. దగ్గ మంటున్న ధరలు చూసి వినియోగదారులు మిగతా 3వ పేజీలో

- 35 నుంచి 40 శాతం పెరిగిన ధరలు
- రూ.80 పెట్టందే కాకరపువ్వొత్తుల పెట్టె రావడం లేదు
- ఆన్‌లైన్ టపాసుల గిఫ్ట్‌బాక్సు ప్రారంభ ధర రూ.1,500
- పర్యావరణ అనుకూల టపాసులకు పెరిగిన డిమాండ్
- కాగితాలకే పరిమితమైన గ్రీన్ క్రాకర్స్ ఆదేశాలు



### మౌలానా అబుల్ కలాం ఆజాద్
# ఆశయాలు కొనసాగించాలి

## ఘనంగా ఆజాద్ జయంతి వేడుకలు - జిల్లా కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

భారత దేశ తొలి విద్యా శాఖ మంత్రి, భారత రత్న జనాబ్ మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతిని మైనారిటీల సంక్షేమ దినోత్సవం, జాతీయ విద్యా దినోత్సవంగా జరుపుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం కలక్టరేట్ లోని డీఆర్సీ సమావేశ మందిరంలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ 136 వ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి, సంయుక్త కలెక్టర్ జి.రాజ కుమారి, వక్ఫ్ బోర్డు ప్రెసిడెంట్ జిలాని, ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి, తెనాలి మున్సిపల్ మాజీ ఛైర్పర్సన్ ఖలీదా నసీం, కుమ్మారి, శాలివాహన కార్పొరేషన్ చైర్మన్ మండేపూడి పురుషోత్తం, డైరెక్టర్, స్టేట్ రోడ్ల అభివృద్ధి కార్పొరేషన్, భవనాల శాఖ పిల్లి మేరి, నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ సజీలా, డిఆర్ఓ కే. చంద్ర శేఖర రావు లు పాల్గొన్నారు. తొలుత మౌలానా అబుల్ కలాం ఆజాద్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం ఆజాద్ జన్మదినాన్ని అధికారిక కార్యక్రమంగా జరపవలసిందిగా జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు ఇచ్చినందున రాష్ట్ర ప్రభుత్వానికి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. ఒక వ్యక్తి పుట్టిన రోజును జాతీయ విద్యా దినోత్సవంగా, మైనారిటీల దినోత్సవంగా జరుపుకోవడం గొప్ప విషయమన్నారు. వారి ఆశయాలను, ఆలోచనలు ఎంతో గొప్పగా ఉన్నవో ప్రభుత్వం గుర్తించి వాటిని నేటి తరానికి అందించేందుకు నేడు జయంతిని అధికారికంగా నిర్వహించుకోవడం మిగతా 3వ పేజీలో



## మలి సంధ్యలో వెలుగు రేఖ 'వైఎస్సార్ కంటి వెలుగు'



రెంటచింతల, మేజర్‌న్యూస్: మలి సంధ్యలో కంటి సం బంధిత సమస్యలతో బాధపడుతున్న వృద్ధులకు వైఎస్సా ర్ కంటి వెలుగు పథకం వరమే అయిందని ఎంపీపీ దాసరి చౌడేశ్వరి అన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించిన వైఎస్సార్ కంటి వెలుగు మూడో విడత కార్యక్రమంలో ఆమె పాల్గొని వృద్ధులకు కళ్లజోళ్ళు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చూపు లేకపోతే లోకమంతా చీకటేనని, చూపు మందగిస్తే జీవనం కష్టతరమవుతుం దని అందు కే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రాధాన్య తాంశాల్లో రాష్ట్ర ప్రజల కంటి చూపు పరిరక్షణకు చోటిచ్చి వైయస్సార్ కంటి వెలుగు పథకం ప్రవేశపె ట్టారన్నారు. చూపు సమస్యలతో బాధపడే వారిని గుర్తించి మందులు,కళ్లద్దాలు అందించడంతో పాటు కేటరాక్ట్ సర్జరీలు ఉచితంగా ప్రభుత్వం చేయి స్తోంద న్నారు. ఆరు దశాల్లో చేపట్టిన ఈ కార్యక్రమం ద్వారా లక్షలాదిమంది జీవితాల్లో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వెలుగు రేఖలు ప్రసరింప చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వాసుపత్రి వైద్యులు నర్రా కృష్ణారెడ్డి, నరసింహారా వు, సూపర్వైజర్లు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఏఐటియుసి పల్నాడు జిల్లా ఉపాధ్యక్షుడుగా " కంబాల"



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్‌న్యూస్: పల్నాడు ఏఐటియుసి జిల్లా ప్రథమ మహాసభ సందర్భ ంగా నర్సరావుపేట లో కార్మిక ప్రదర్శన, ప్రతినిధుల మహాసభ జరిగింది. అనంతరం జరిగిన నూతన కార్యవర్గ ఎన్నికను ఏఐటియుసి రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు వెలుగూరి.రాధా క్రిష్ణ మూర్తి ప్రకటించారు. సత్తెనపల్లి ఏరియా కు చెందిన కంబాల. శ్రీనివాస్ పల్నాడు జిల్లా ఏఐటియుసి ఉపాధ్యక్షుడుగా, జిల్లా కౌన్సిల్ సభ్యులు గా డిఆర్. మస్తాన్, కట్టామంజుల ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. ఈ ఎన్నికపట్ల అభినందన తెలిపిన వారిలో ఏపియస్ ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ నేతలు బి.ఎల్లమంద, రమణారెడ్డి, మస్తాన్ వలి, ఏపియస్ ఆర్టీసీ హైయ్యర్ బస్ యూనియన్ నేతలు ఇసిరెడ్డి అంజిరెడ్డి, ఏపి ఆటోడ్రైవర్స్ యూనియన్ నాయకులు జొన్నలగడ్డ. నాగ య్య, పోకల.శంకర్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, నరిశేటి. వేణుగోపాల్, సత్తెనపల్లి నియోజకవర్గ కార్యద ర్శి, పి.యిర్మీయా, ప్రజా నాట్యమండలి జిల్లా ప్రధాన కార్యదర్శి, బి.రామక్రిష్ణ, సహాయ కార్యదర్శి, వల్లెం.లక్ష్మీ చెన్న కేశవ,కెనాల్స్ వర్కర్స్ యూనియన్ నాయకులు, కె.శంకర్రావు, పి.సాంబ శివరావు, యస్.కె.జానీ, జనవిజ్ఞాన వేదిక సత్తెనపల్లి పట్టణ అధ్యక్షుడు, ఏడుకొం డలు, సిపిఐ నాయకులు, మన్నెం. నరశిం హరావు, తోట. రామతిరు పతిరావు, శ్రీహరి, ఏఐవైఎఫ్ నేత కంబాల.ఆనంద్ తదితరులు అభినందనలు తెలిపారు.

## దీపావళి శుభాకాంక్షలు తెలిపిన చింతలపూడి



పిడుగురాళ్ళ రూరల్, మేజర్‌న్యూస్ : నియోజకవర్గ ప్రజలందరికీ చింతల పూడి చారిటబుల్ ట్రస్ట్, పల్నాడు హాస్పిటల్స్ అధినేత చింతలపూడి శ్రీనివాసరావు దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ దీపావళి నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాల ని,రైతు సోదరులు అష్టైశ్వర్యాలతో, ఆయురా రోగ్యాల తో,పాడి పంటలతో తులతూగాలని ఆ దేవుడిని మన స్ఫూర్తిగా ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా చిన్నారు లు జాగ్రత్తలు తీసుకుని ప్రమాదాలు జరగకుం డా అత్యంత భక్తి శ్రద్ధలతో,కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా జరుపుకోవాలని చింతలపూడి శ్రీనివాస రావు కోరుకుంటున్నట్లు వెల్లడించారు.

## మత్స్యకారుల జీవితాలలో వెలుగు నింపుతున్న ఎమ్మెల్యే పిన్నెల్లి



విజయపురిసౌత్, మేజర్‌న్యూస్: నాగార్జునసాగర్ విజయపురిసౌత్ లోని మత్స్యశాఖ ఫిష్ సీడ్ ఫారంలో ఉత్పత్తి చేయబడిన ఫింగర్లింగ్స్ అనుపు రేవు వద్ద కృష్ణా జలాశయాలలో మత్స్యకారుల జీవనోపాధిని మెరుగుపరిచే దిశగా మత్స్యశాఖ లోని ఫింగర్ లింగ్స్ పథకం ద్వారా 10.20 లక్షల చేప పిల్లలను మత్స్యశాఖ అధికారులు మత్స్య సహకార సంఘ సభ్యులు అలాగే ప్రజాప్రతినిధులు విడుదల చేశారు. మత్స్యకారుల కుటుంబాలను ఆదుకునేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దేశవ్యాప్తంగా చేపల ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్ ప్రథమ స్థానం అలాగే వినియోగంలో చివరి స్థానంలో ఉందని వినియోగం పెంచే దిశగా నాణ్యమైన చేపలను ప్రజలకు అందాలని ఫిష్ ఆంధ్ర పథకం ద్వారా చేపల విక్రయ కేంద్రాలను ఏర్పాటు చేయాలని అధికారు లను ఆదేశించారు. రాష్ట్రంలో 50 సంవత్సరాలు దాటిన మత్స్య కార కుటుంబాలకు పెన్షన్ ఇచ్చుట, హార్బర్లు ఏర్పాటు చేయుట, జలాశయాలలో చేప పిల్లలు వేయుట, జలాశయాలలో లైసెన్స్ ఇచ్చుట, ఆక్వా కల్చర్ చేసే రైతులకు లైసెన్స్ ఇచ్చే లాంటి పథకాలు ఉన్నాయని జిల్లా మత్స్యశాఖ అధికారి ఎన్ సంజీవరావు ఈ కార్యక్రమంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ శివశంకర్ ఆదేశాల మేరకు జిల్లా మత్స్యశాఖ అధికారి పర్యవేక్షణలో కమిటీ ఏర్పాటు జరిగింది. ఈ కమిటీలో జిల్లా మత్స్యశాఖ అధికారి ఎన్. సంజీవరావు అధ్యక్షతన నాగార్జునసాగర్ మత్స్యశాఖ అభివృద్ధి అధికారి టి. శ్రీనివాసరావు, మత్స్యశాఖ సహాయ పర్యవేక్షకులు పిల్లి వెంకటరమణ, వైఎస్ఆర్సిపి పలనాడు జిల్లా అధ్యక్షుడు, శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ఆదేశాల మేరకు వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కుర్రి సాయి మార్కండే రెడ్డి, జిల్లా వ్యవసాయ కమిటీ చైర్మన టి వెంకటేశ్వర్ రెడ్డి జడ్పీటీసి మండ్లీ పెద్దమల్లు స్వామి,వి.పి. సౌత్ మత్స్య సహకార సంఘ ప్రెసిడెంట్ కారె ములయ్య, బెల్లంకొండ మత్స్య సహకార సంఘ ప్రెసిడెంట్ మండలి ముసలయ్య, నాగులవరం సర్పంచ్ గోగిరెడ్డి వెంకటరామమ్మ తదిరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## "బాబు"ని గెలిపిద్దాం...భవిష్యత్తుని నిర్మించుకుందాం..!!



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్ న్యూస్: సత్తెనపల్లి పట్టణం లోని 10వ వార్డులో "బాబు షూరిటీ – భవిష్యత్తుకి గ్యారెంటీ", "సూపర్ సిక్స్ పథకాలపై చర్చావేదిక" కార్యక్ర మంలో మాజీ మంత్రివర్యులు సత్తెనపల్లి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కన్నా లక్ష్మీనారాయణ పాల్గొని ప్రసంగించారు. 10వ వార్డులోని ప్రతి ఇంటికి వెళ్లి "మినీ మేనిఫెస్టో లోని" "సూపర్ సిక్స్" పథకాల గురించి ప్రజలకు వివరించి వాటికి సంబంధించిన ప్రమాణ పత్రా లను పంపిణీ చేశారు. "బాబు"ని గెలిపిద్దాం... భవిష్య త్తు ని నిర్మించుకుందాం..!! అంటూ కన్నా లక్ష్మీనారా యణ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి చౌటా శ్రీనివాసరావు, మున్సిపల్ మాజీ చైర్మన్ ఎల్లినేడి రామ స్వామి, మున్సిపల్ మాజీ వైస్ –చైర్మన్ ఆకుకూరి నాగేశ్వరరావు (బాబు) శిఖా ఏడుకొండలు, గన్నమనేని శ్రీనివాసరావు, ఎల్లినేడి లక్ష్మీ తులసి, సయ్యద్ ఇబ్రహీం, క్లస్టర్ ఇన్చార్జులు, బూత ఇన్చార్జులు, యూనిట్ ఇన్చార్జి లు, సత్తెనపల్లి పట్టణ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గీతమ్స్ ఇంగ్లీష్ మీడియం క్యాంపస్‌లో ముందస్తు దీపావళి వేడుకలు




వినుకొండ మేజర్ న్యూస్: ముందస్తు దీపావళి వేడుకలు స్థానిక వెన్నపూస కాలనీలోని గీతమ్స్ ఇంగ్లీష్ మీడియం క్యాంపస్ నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గీతమ్స్ విద్యాసంస్థల కరస్పాండెంట్ మాలపాటి కోటిరెడ్డి హాజరయ్యారు. ముందుగా విద్యార్థిని, విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు దీపావళి పండుగ శు భాకాంక్షలు తెలియజేశారు.

## ఘనంగా అబుల్ కలామ్ ఆజాద్ జయంతి



పిడుగురాళ్ళ, మేజర్‌న్యూస్: మౌలానా అబుల్ కలామ్ ఆజాద్ జయంతిని పురస్కరించుకొని నూర్ బాషా సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ దూదేకుల సలీం ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నూర్ బాషా సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి దూదేకుల ఖాసీం సైదా, మాట్లాడుతూ మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ స్వాతంత్రసమరయోధుడుగా తొలి విద్యాశాఖ మంత్రిగా విస్తృతమైన సేవలు అందించారని ..ఆయన స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శనీయమని అన్నారు. ఈ యొక్క కార్యక్రమంలో రాజుపాలెం మండల అధ్యక్షులు దూదేకుల కాశీం సైదులు(బుజ్జి ), నకరికల్లు మండల అధ్యక్షులు దూదేకుల నబీ,దూదేకుల బాషా , ముస్లిం యూత్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు సయ్యద్ ఆరిఫ్,దూదేకుల ఖాసీం దూదేకుల సిలార్,దూదేకుల సైదా,హరుణ్, నాగుల్ మీరా తదితరులు పాల్గొన్నారు.

## లైసెన్స్ లేకుండా టపాసులు విక్రయించే చర్యలు: ఎస్సై బాలకృష్ణ

నకరికల్లు, మేజర్‌న్యూస్ : మండల ప్రజలకు పోలీస్ సిబ్బందికి దీపావళి శుభాకాంక్షలులి బాణసంచా అమ్మేవారు లైసెన్సును తప్పనిసరిగా తీసుకోవాలని ఎస్సై బాలకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లిపిల్లలు బాణాసంచా కాల్చే సమయంలో తల్లిదండ్రులు పర్యవేక్షణ ఉండాలి అని తెలిపారు. దీపావళి పర్వదినాన్ని మండల ప్రజలు అందరూ ఆనందంగా జరుపుకోవాలని, ఈ దీపావళి చీకట్లను పారదోలి ప్రజల జీవితాల్లో మరిన్ని కాంతులు నింపాలని ఆకాంక్షించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి సంకేతంగా జరుపుకునే ఈ దీపావళి పర్వదినాన ఆనవాయితీగా వచ్చే బాణ సంచాలను కాల్చే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ముఖ్యంగా పిల్లలు పట్ల అప్రమత్తంగా ఉండాలని, పిల్లలు టపాసులు కాల్చే సమయంలో పెద్దల పర్యవేక్షణ ఉండాలని ఎస్సై బాలకృష్ణ సూచించారు.

## అప్పుల బాధ తాళలేక కౌలు రైతు ఆత్మహత్య..!!

పెదకూరపాడు, మేజర్ న్యూస్: అప్పుల బాధ తాళలేక కౌలు రైతు గడ్డి మందు సేవించి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండల కేంద్రమైన పెద్దకూ రపాడులో శనివారం చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివ రాల ప్రకారం పెదకూరపాడు గ్రామానికి చెందిన బెల్లంకొండ పూర్ణచంద్ర కుమారుడు బెల్లంకొండ రమేష్ వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తుంటాడు. పొలం కౌలుకు తీసుకొని వ్యవసాయం చేస్తుండే వాడని, అయితే గత నాలుగు సంవత్సరాలుగా పొలం సేద్యంలో ఆశించిన ఫలితం దక్కకపోగా అప్పులు పాలై, ఆ అప్పులను ఎలా తీర్చాలో అర్థం కాక మన స్థాపానికి గురై శుక్రవారం గడ్డి మందును సేవించగా చుట్టుపక్కల వాళ్ళు గమనించి స్థానిక ఆసుపత్రిలో చికిత్స అందించి మెరుగైన వైద్యం కోసం సత్తెనప ల్లిలోని ఒక ప్రైవేట్ హాస్పిటల్ కి తీసుకువెళ్లారు. అక్కడ పరిస్థితి విషమించడంతో మంగళగిరిలోని ఎన్నారై హాస్పటల్‌లో చేర్చారు. అక్కడ చికిత్స పొందు తూ మరణించాడని తెలిపారు. హాస్పటల్ వారు అంది ంచిన సమాచారంతో స్థానిక పోలీసులు హాస్పట ల్‌కి వెళ్లి పంచనామా చేసి, పోస్టుమార్టం నిమిత్తం గవర్న మెంట్ హాస్పిటల్ కు తరలించారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని బంధువులకు అప్పగించినట్లు పోలీసులు తెలిపారు.

## రామప్ప దేవాలయంలో పూజలు



మాచర్ల, మేజర్‌న్యూస్: పట్టణంలోని స్థానిక రామప్ప దేవాలయంలో శనివారం ఉదయం నుండి మాస శివరాత్రిని పురస్కరించుకుని హోమం, ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహించారు. ఉదయం రామప్ప స్వామికి పంచామృతాలతో అభిషేకాలు, బిల్వపత్రాల తో పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం శ్రీ విఘ్నేశ్వర హోమం, శ్రీ లక్ష్మీ గణపతి హోమం, శ్రీ పార్వతి పరమేశ్వరుల హోమం. శ్రీ లక్ష్మీనారా యణ హోమం, శ్రీ సరస్వతి బ్రహ్మదేవుని హోమం, శ్రీ మృత్యుంజయ హోమం. శ్రీ రుద్ర హోమం, శ్రీ నవగ్రహముల హోమం, శ్రీ సుబ్రమణ్యేశ్వర హోమం. శ్రీ ఆంజనేయ స్వామి హోమ కార్యక్రమా లను అర్చకులు భువనగిరి తులసీరామ్ శర్మ, దీక్షితు లు నిర్వహించారు. పూజల లో పాల్గొన్న వారికి, తదనంతరం హాజరైన భక్తులకు హోమ కమిటీ ప్రతినిధులు కంభంపాటి యల్లమంద, తుమ్మేపల్లి సత్యనారాయణ, పాలిశెట్టి చంద్రశేఖర రావు, షరాబు వెంకటరత్నం, తుమ్మేపల్లి అంకేశ్వరరావు, కంభంపాటి ప్రకాష్ తదితరులు అన్న ప్రసా దాలను అందించారు.

## చక్రధర్ కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకలు

మాచర్ల టౌన్, మేజర్‌న్యూస్: చక్రధర్ డిగ్రీ అండ్ పీజీ కళాశాల వారి ఫ్రెషర్స్ డే వేడుకలు పట్టణంలోని నరిశెట్టి కళ్యాణమండపంలో శనివారం జరిగాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ తాడి వెంకటేశ్వర్ రెడ్డి న్యూటన్స్ ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్ జున్నా శ్రీనివాస రెడ్డి, పల్నాడు జిల్లా వ్యవసాయ సలహా మండల చైర్మన్ కుర్రి సాయి మార్కొండారెడ్డి, కళాశాల డైరెక్టర్ మహేశ్వర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బత్తుల ఏడుకొండలు లైన్స్ గవర్నర్స్ అడ్వైజర్ చుండూరు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు .వివిధ పోటీలలో గెలు పొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అంది ంచారు. కార్యక్రమంలో భాగంగా కళాశాల విద్యా ర్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరిం చాయి. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడు తూ విద్యార్థులు చక్కగా చదువుకొని మంచి ఉద్యోగా లు సంపాదించి, గురువులకు తల్లిదండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని సూచించారు.

## వైకాపా ప్రభుత్వం పాలనలో అమలుకు నోచుకోని నోటిఫికేషన్లు

### తెలుగు యువత జిల్లా అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ
### తెలుగు యూత్ ఆధ్వర్యంలో వినూత్న నిరసన

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో



గత ఎన్నికల్లో వైకాపా ప్రభుత్వం చేసిన మోసపూరిత గారెడీలు ఆపి రాష్ట్రంలో వివిధ శాఖల్లో కాళీ పోస్టులను యుద్ధ ప్రాతిపదికన భర్తీ చేసి నిరుద్యోగుల వయోపరిమితి కోల్పోకుండా ఆదుకోవాలనీ లేకుంటే ఉద్యమం తీవ్రతరం చేస్తాం అని గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ శనివారం హెచ్చరించారు. గుంటూరు జిల్లా కలెక్టర్ కార్యాలయానికి రిక్షాలు తొక్కుతూ జాబ్ క్యాలెండరు ఖాళీ పోస్టుల భర్తీ కోరుతూ నిరుద్యోగులతో తెలుగుయువత చేపట్టిన వినూత్న నిరసన పోలీసుల అడ్డగింతతో ఉద్రిక్తతగా మారింది. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా జాబ్ క్యాలెండర్ డిమాండ్ చేస్తూ అమలుకాని నోటిఫికేషన్లతో మరోసారి నిరుద్యోగులను మోసం చేసే ప్రయత్నం చేస్తున్న ప్రభుత్వ మోసపూరిత వైఖరికి నిరసనగా గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్దకు రిక్షాలు తొక్కుకుంటూ తెలుగుయువత నిరుద్యోగులు తరలి వచ్చారు. పోలీసుకు రిక్షాల ప్రదర్శనను అడ్డుకొని కలెక్టర్ కార్యాలయానికి వెళ్లనివ్వకుండా నిలిపివేసినప్పటికీ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుటే జాబు క్యాలెండరు ఇవ్వాలని ఖాళీ పోస్టులు భర్తీ చేసి రోస్టర్ విధానాన్ని పాటించాలని డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ మాట్లాడుతూ రాగద్వేషాలకు అతీతంగా పాలన చేస్తామని ప్రమాణం చేసిన ముఖ్యమంత్రి కేవలం రాగ ద్వేషాలకు రాజకీయ కక్షలకు ప్రాధాన్యమిస్తూ యువత నిరీద్యోగులకి భవిష్యత్ మీద భరోసా కల్పించటంలో పూర్తిగా విఫలమయ్యి ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ మెగా డిఎస్సిలు ఇస్తామని ఇప్పటికి మూడు జనవరిలు పోయినా గతంలో వదిలిన జాబులు లేని ఫేక్ జాబ్ క్యాలెండర్ లో అరకకూరగా ఇచ్చిన నోటిఫికేషన్ల భర్తీ ఇప్పటికి జరగకపోగా ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో మరలా ఏపీపీఎస్సి ద్వారా నోటిఫికేషన్లంటూ ప్రకటన చేపించి మరో గారెడికి తేర లేపారని అన్నారు. నేడు రాష్ట్రంలో నిరుద్యోగులు మీరు నాలుగేళ్లుగా ఖాళీ పోస్టులో భర్తీ చేస్తారని ఎదురు చూసి చూసి వయోపరిమితి కోల్పోతున్నారని ఉద్యోగాల నియామక ప్రక్రియ ఆలస్యమయ్యేకొద్దీ కొందరు నిరుద్యోగులకు వయసు రీత్యా అనర్హులవుతున్నారు. ఈ నేపథ్యంలో 34 ఏళ్ల వయోపరిమితిని 42 ఏళ్లకు పెంచుతూ తీసుకున్న ప్రభుత్వ నిర్ణయం గడువు ఈఏడాది సెప్టెంబర్ 30 వ తేదితో ముగిసింది. ఈ వెసులుబాటు వచ్చే ఏడాది సెప్టెంబర్ దాక పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు ఇచ్చింది కానీ క్యాలెండర్లో ప్రకటించిన ప్రకారం నోటిఫికేషన్ లేనందున వయోపరిమితిని 44 ఏళ్లకు పెంచాలని నిరుద్యోగులు డిమాండ్ చేస్తున్నారు. కావున వెంటనే రాష్ట్రంలో వివిధ శాఖలలో ఖాళీగా ఉన్న 66,309 ఖాళీ పోస్టులను అమలు కానీ నోటిఫికేషన్లతో కాకుండా యుద్ధ ప్రాతిపదికన భర్తీ చెయ్యాలని లేకుంటే నిరుద్యోగుల పక్షాన ఉద్యమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుయువత ప్రధాన కార్యదర్శి షేక్ నాగుల్ మీరా బాబు, ఉపాధ్యక్షులు గుత్తికొండ కిరణ్ యాదవ్,కొల్లిమర్ల రాము, కొండెపు శేఖర్ బాబు, అధికార ప్రతినిధులు సింగు గోపి,షేక్ షుకూర్, కార్యనిర్వాహక కార్యదర్శులు షేక్ రషీద్,బొక్కా లక్ష్మణ్,మన్నెం శ్రీనివాస్ రావు, కార్యదర్శులు వేమా విజయ్ కాంత్, పఠాన్ అథాఉల్లా ఖాన్, గుంటూరు తూర్పు నియోజకవర్గ తెలుగుయువత అద్యక్షులు షేక్ అఫ్రోజ్, ప్రత్తిపాడు నియోజకవర్గ తెలుగుయువత అద్యక్షులు నాగిశెట్టి నాగరాజు, గుంటూరు పశ్చిమ తెలుగుయువత ప్రధాన కార్యదర్సులు షేక్ ఇమ్రాన్,పూసల శ్రీనివాస్, ఉపాధ్యక్షులు పప్పుల రాంబాబు ,గుంటూరు తూర్పు ప్రధాన కార్యదర్శి దాసరి మస్తాన్ రావణ్, ఉపాధ్యక్షులు ఉప్పుటూరి వెంకటేష్, కార్యనిర్వాహక కార్యదర్శి శ్రీపతి రాంబాబు, ప్రత్తిపాడు నియాజకవర్గ ఉపాధ్యక్షులు నల్లూరి వంశి,గుంటూరు రురల్ మండల అధ్యక్షులు యదాల గణేష్ యాదవ్, వట్టిచెరుకూరు మండల తెలుగుయువత తెలుగుయువత అద్యక్షులు మన్నవ గోపి, ఆటో యూనియన్ నాయకులు మచ్చు దేవా ,గోనుగుంట్ల సుధీర్, 47వ డివిజన్ టిడిపి అధ్యక్షులకు దాది గోపాల్,టిడిపి నాయకులు కొల్లి నాగుల్ ,షేక్ సుభాని,టిడిపి ఎస్సి నాయకులు ఇత్తడి పున్నారావు ,దివ్యంగ విభాగం రాష్ట్ర నాయకులు నంబూరి శ్రీనివాస్ రావు ,శివ , తెలుగుయువత నాయకుల చిక్కాల శివరామ కృష్ణ, చింతా వినోద్ ,బుల్లా కుమార్ బాబు ,సన్నపు ఆదిత్య రెడ్డి , సుద్దపల్లి రవి,కళ్యాణ్ , కళ్యాణ్, నవీన్ ,శశి ,సాంబశివరావు, యువత నిరుద్యోగులు పెద్దసంఖ్యలో పాల్గున్నారు.

## మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఆశయాలు కొనసాగించాలి

(మొదటి పేజీ తరువాయి)

జరుగుతున్నదన్నారు. మక్కాలో పుట్టి భారతదేశానికి వచ్చి 12, 13 సంవత్సరాలలో వేరు వేరు భాషల్లో గ్రంధాలు వ్రాయడం ఎంతో అమోఘమైన తెలివి తేటలు ఉంటేనే సాధ్యమవుతుందన్నారు. 1920 లో సత్యాగ్రహం, అహింసా సిద్ధాంతాలను నమ్మి బాపూజీ ఆశయాలకు అనుగుణంగా స్వాతంత్ర్యం సాధించే వరకు ప్రత్యేక పాత్ర పోషించారన్నారు. 28 సంవత్సరాల స్వాతంత్ర్య పోరాటంలో పది సంవత్సరాలు జైలులో వుండి, జైలు జీవితంలో ఎన్నో రచనలు చేశారన్నారు. మైనారిటీలలో విద్య లేకపోవడం వల్ల ఆర్థికంగా, సామాజికంగా వెనుకబాటు ఉంటుందని, విద్య ఉంటేనే దానిని అధిగమించవచ్చని బలంగా నమ్మి విద్యాభివృద్ధికి , విద్యా వ్యాప్తికి కృషి చేసిన వ్యక్తని కొనియాడారు. ఐఐటీ లు, యూజీసీ లు ఆయన విద్యాశాఖ మంత్రిగా వున్నపుడు పడిన బీజాలని, వీటిని మరింత ముందుకు తీసుకువెళుతున్నామన్నారు. 70 సంవత్సరాల క్రితమే ఇవన్ని అవసరమని గుర్తించిన మహానీయుడని కొనియాడారు. మైనారిటీల సంక్షేమానికి విశేష కృషి చేసిన వ్యక్తని , హిందూ , ముస్లింలు ఐక్యమత్యంగా వుండాలని నమ్మే వ్యక్తని, ఐక్యమత్యంతోనే ఏదైనా సాధించ వచ్చునే ఆలోచన గల వ్యక్తని తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్‌రెడ్డి విద్యకు అధిక ప్రాధాన్యతనిస్తూ, వేల కోట్ల రూపాయలు కేటాయించి అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నారన్నారు. సంయుక్త కలెక్టర్ జి. రాజ కుమారి మాట్లాడుతూ భారత దేశ తొలి విద్యాశాఖ మంత్రిగా అనేక సేవలు అందించారని, ఈనాడు అగ్రగామిగా వెలుగొందుతున్న అకాడమిక్ – సాంకేతిక విద్యా సంస్థలకు మౌలానా అబుల్ కలాం ఆజాద్ పునాది వేసారన్నారు. ఎంతో మంది విద్యార్థిని, విద్యార్థులు పీహెచ్డీలు చేసి విదేశాల్లో ఉన్నత స్థాయిలో వున్నారంటే దీనికి కారణం వీరేనన్నారు. భవిష్యత్తులో విద్యార్థులు ఏ విధంగా ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, ఎలా ఉండాలనే దానికి బీజం వీరితోనే పడిందన్నారు. విద్య అనేది వుంటే ఆ కుటుంబం సమాజంలో ఉన్నత స్థానంలో వుండి గొప్ప ఆలోచనా విధానం కల్గి ఉంటుందని రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు భావించి విద్యకు, ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యతనిస్తున్నారన్నారు. పేద వారు పిల్లలను చదివించలేకపోతున్నామనే ఆలోచన ఉండకూడదని అనేక నిర్ణయాలు తీసుకున్నారని, వాటిని సక్రమంగా సద్వినియోగం చేసుకునే బాధ్యత మనదేనన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న వక్ఫ్ బోర్డు ప్రెసిడెంట్ జిలాని, ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి, తెనాలి మున్సిపల్ చైర్‌పర్సన్ ఖలీదా నసీం, కుమ్మారి, శాలివాహన కార్పొరేషన్ చైర్మన్ మండేపూడి పురుషోత్తం, నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ సజీలా మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో అనేక విధాలుగా పోరాటాలు, త్యాగాలు చేసి స్వాతంత్ర్యం తెచ్చిన మహానీయులలో మౌలానా అబుల్ కలాం ఆజాద్ ఒకరని కొనియాడారు. భారత దేశ తొలి విద్యాశాఖ మంత్రిగా ఐఐటి, సైన్స్ అండ్ టెక్నాలజీ రంగాలలో అనేక సంస్కరణలు చేశారని పేర్కొన్నారు. కార్యక్రమంలో పీడీ డీఆర్డీఏ హరిహరనాథ్, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖాదికారి రోషన్ జమీర్ బాష, ఆర్ డబ్ల్యూ ఎస్ ఎస్.ఈ సురేశ్, పంచాయితీ రాజ్ ఎస్.ఈ గుర్రం బ్రహ్మయ్య, పశు సంవర్ధక జే.డి వెంకటేశ్వర్లు, సిపిఓ శేషశ్రీ, డిఇఓ శైలజ, ఐసీడీఎస్ పీడీ ఉమాదేవి, చేనేత శాఖ ఏడి వనజ, సమగ్ర శిక్ష ఏపీడీ విజయలక్ష్మీ, జిల్లా టూరిజం అధికారి నాయుడు, మైనారిటీ వెల్ఫేర్ సొసైటీ ప్రెసిడెంట్ సయ్యద్ ఆదాం సాహెబ్, ముస్లీం మతపెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## పేలుతున్న టపాసుల ధరలు

(మొదటి పేజీ తరువాయి)

పండుగ జరుపు పోవాలంటేనే బెంబేలెత్తిపోతున్నారు. టపాసుల్లో భారీ డిమాండ్ ఉండే 1000 వాలా సీమటపాకాయల ధర ఈ ఏడాది రూ.750 పైనే పలుకుతోందని గుంటూరు జిల్లాకు చెందిన హోల్‌సేల్ వ్యాపారులు చెబుతున్నారు. ధరలు ఇలా ఉంటే ప్రజలు కొనడం తగ్గించేస్తారని, వ్యాపారం పడిపోతుందని ఆందోళన చెందుతున్నారు. పండుగకు మరో అయిదు రోజులే ఉన్నప్పటికీ, రిటైలర్లు కూడా కొనుగోలుకు అంతగా ముందుకు రావడంలేదని చెబుతున్నారు. ఈ ఏడాది అమ్మకాలు బాగుంటాయన్న ఉద్దేశంతో భారీగా టపాసులు కొన్నామని, ధరలు పెరగడంతో రిటైల్ అమ్మకాలు ఆశించిన స్థాయిలో లేవని కొంతమంది వ్యాపారులు వాపోతున్నారు. ఇదిలా ఉండగా ప్రజలు మాత్రం టపాసుల ధరలు భారీగా పెంచడంపై మండిపడుతున్నారు.

**ధరల పెరుగుదలకు కారణమిదీ..**

బాణసంచా అత్యధికంగా తయారయ్యే తమిళనాడులోని శివకాశిలో గత రెండేళ్ల క్రితం నుండి తరచూ వరుస అగ్నిప్రమాదాలు జరిగాయి. దీంతో ఉత్పత్తి తగ్గింది. డీజిల్ ధరలు భారీగాపెరగడంతో పాటు రవాణా చార్జీలూతడిసిమోపెడయ్యాయి. ఈ కారణాల వల్ల ధరలు భారీగా పెరిగాయి. దీనికి తోడు రిటైల్ షాపుల ఏర్పాటుకు నిబంధనలు కఠినతరం చేయడం కూడా అమ్మకాలపై ప్రభావం చూపుతోందని హోల్‌సేల్ వ్యాపారులు చెబుతున్నారు. అంతేకాకుండా టపాసులు తయారు చేయాలన్న, వాటి రవాణా చేసి విక్రయించాలన్నా , అధికారుల నుంచి అనుమతులు పొందాలన్నా తయారీదారులు పెద్ద ఎత్తున లంచాలు ముట్ట చెప్పాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అన్ని అనుమతులు ఉన్నా ఆమ్యామ్యాలు ఇవ్వనిదే పనులు కావడం లేదు. ఈ ఏడాది అమ్మకాలు 40 శాతం వరకు తగ్గుతాయని అంచనా వేస్తున్నారు. లేనివిధంగా ఈ ఏడాది జిల్లాలో ఎటు చూసినాగ్రీన్ క్రాకర్స్‌కు డిమాండ్ బాగా పెరిగింది. ఇవి పర్యావరణ అనుకూలమైన గ్రీన్ క్రాకర్స్ కావటంతో డిమాండ్ పెరుగుతున్నట్లు వ్యాపారులు పేర్కొంటున్నారు. తక్కువ శబ్దంతో రంగు రంగుల్లో ఉండే చిచ్చుబుడ్లు, షాట్స్ ఎక్కువగా అడుగుతున్నట్లు గుంటూరుకు చెందిన వ్యాపారులు చెబుతున్నారు. . టపాసులు కాల్చిన తర్వాత వచ్చే వ్యర్థాల నుంచి మొక్కలు వచ్చే టపాసులు, డ్రోన్ ఫైర్ వర్క్స్ వంటివి ఈ ఏడాది ఎక్కువగా అందుబాటులోకి వచ్చినట్లు వ్యాపారులు పేర్కొంటున్నారు. వీటి ధరలు కూడా భారీగానే ఉంటున్నాయి. గ్రీన్ క్రాకర్స్ ధరలు రూ.300 నుంచి మొదలవుతున్నాయి. దీనికి తోడు ముందు ఎన్నడూ లేనివిధంగా ఈ సంవత్సరం ఆన్‌లైన్ ద్వారా అమ్మకాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉంది. భారీ ఎత్తున ఆన్‌లైన్ ద్వారా టపాసుల అమ్మకాలు చేపట్టేందుకు ఉమ్మడి గుంటూరు జిల్లా వ్యాప్తంగా అనేకమంది వ్యాపారులు సన్నాహాలు చేస్తున్నారు.. స్టాండర్డ్ కంపెనీతో పాటు పలు సంస్థలు హైదరాబాద్ క్రాకర్స్, క్రాకర్స్‌వాలా, క్రాకర్స్‌మేళా పేరుతో ఆన్‌లైన్ ద్వారా విక్రయిస్తున్నారు. నచ్చిన వస్తువులను విడివిడిగా తీసుకోవడంతో పాటు పలు రకాల టపాసులను కలిపి ప్యాక్‌లుగా కూడా విక్రయిస్తున్నారు. ఆన్‌లైన్‌లో గిఫ్ట్ బాక్స్ ధరలు రూ.1,500 నుంచి రూ.3,950 వరకు ఉన్నాయి.

**భారీగా పెరిగిన పొల్యూషన్..**

**సుప్రీంకోర్టు ఆదేశాలు కాగితాలకే పరిమితం**

"గ్రీన్ క్రాకర్స్" మాత్రమే అమ్మాలి.. వాటిని మాత్రమే దీపావళి రోజున కాల్చి పండుగ జరుపుకోవాలి అంటూ.. సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను కేవలం కాగితాలకే పరిమితం చేశారు పీసీబీ, జీహెచ్‌ఎంసీ అధికారులు. వాయు కాలుష్యానికి ప్రమాదకరమైన బేరియం నైట్రేట్‌తో చేసిన టపాసులు పండగ రోజు కాల్చడంతో సాధారణ రోజులు కన్నా నాలుగు రెట్లు అధికంగా కాలుష్యం రెట్టింపు అయ్యింది. కుత్బుల్లాపూర్ పరిధి జీడిమెట్ల పరిసర ప్రాంతాల్లో మామూలుగానే కాలుష్యం ఎక్కువగా ఉంటుంది. అయితే దీపావళి పండుగ రోజు నిబంధనలకు వ్యతిరేకంగా తయారు చేసి విక్రయించిన టపాసుల వల్ల ఎయిర్ ఇండెక్స్ క్వాలిటీ నాలుగింతలు ఎక్కువగా నమోదయింది.

**పండుగ రాత్రి 'ఏక్యూ ఐ' 4.2 రెట్లు అధికం..**

సాధారణంగా ఎయిర్ క్వాలిటీ ఇండెక్స్ రీడింగ్ 90 నమోదైన సందర్భంలో వాయు కాలుష్యం సాధారణంగా ఉన్నదని పేర్కొంటారు. అలాంటిది దీపావళి పండుగ రోజు రాత్రి 9.30 గంటలకు ఏయిర్ క్వాలిటీ ఇండెక్స్ ఏకంగా 151 గా నమోదయింది. ఇది ఓ రకంగా ఆరోగ్యానికి ప్రమాదకరమైనదిగా చెప్పవచ్చు. వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ గణాంకాల ప్రకారం.. ఎయిర్ ఇండెక్స్ క్వాలిటీ 2.5 ఉండాలని చెబుతుంది. దీనికి తోడు దీపావళి టపాసుల కాలుష్యం తోడై మరింత వాయు కాలుష్యం ఏర్పడుతోందని పర్యావరణ శాఖ అధికారులుచెబుతున్నారు.

**వ్యాపిస్తున్న కాలుష్యపు పొగలు..**

పండగ రోజు సాయంత్రం ఐదు గంటల నుంచి ప్రతి వీధిలో టపాసుల మోత వినిపిస్తూనే ఉంటుంది.. రాత్రి 7 గంటల సమయంలో విద్యుత్ దీపాల వెలుగులో టపాసులు కాల్చడంతో వెలువడిన పగలు పరిసర ప్రాంతాల్లో వ్యాపిస్తుంది. చాలామంది ఇళ్ల నుంచి బయటికి వచ్చే సందర్భంలో మాస్కులు ధరించాలని చెబుతున్నారు. పండుగ రోజు దాదాపుగా రోడ్లన్నీ ఖాళీగా దర్శనం ఇచ్చినప్పటికీ పొగలు మాత్రం దట్టంగా కమ్ముకుంటాయి.

**కాగితాలకే పరిమితమైన 'గ్రీన్ క్రాకర్స్' ఆదేశాలు..**

2017లో సుప్రీంకోర్టు బేరియం నైట్రేట్, ఇతర ముడి పదార్థంతో తయారు చేసిన టపాసులను పూర్తిగా నిషేధించింది. అనంతరం నేషనల్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీరింగ్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ వారు కాలుష్య రహితంగా ఉండే టపాసుల కోసం ప్రత్యేకంగా ఫార్మేషన్ను అభివృద్ధి చేశారు. ఈ ఫార్ములేషన్‌లో అధికంగా కాలుష్యం విడుదల చేసే బేరియం నైట్రేట్‌కు బదులు పొటాషియం నైట్రేట్‌ను ఉపయోగించి తయారు చేసిన టపాసుల్లో వాటర్ వేపర్ విడుదల అవుతుంది.దీంతో కాలుష్యం అధికంగా వ్యాపించదు. ఈ రకమైన కాలుష్యం వెదజల్లని గ్రీన్ క్రాకర్స్‌కు సుప్రీంకోర్టు అనుమతులు జారీ చేసింది. ఈ క్రమంలో ప్రతి దుకాణదారుడు గ్రీన్ క్రాకర్స్‌ను మాత్రమే విక్రయించాలంటూ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు గత సంవత్సరం సర్క్యులర్ కూడా జారీ చేసింది . ఈ మేరకు కేవలం దుకాణాలలో గ్రీన్ క్రాకర్స్‌ను మాత్రమే అమ్మాల్సి ఉంటుందని పేర్కొంది . కానీ, ఆ దిశగా చర్యలు తీసుకోవడం లేదు అనే విమర్శలు వస్తున్నాయి.. టపాసులపేరుతో కొంతమంది స్క్రాప్ గోడౌన్లను. కూడతగలబెడుతున్నారు. ఇలాంటిప్రాంతాల్లో వాయు కాలుష్యంతో పాటుగా పండుగ రోజు టపాసులతో వెలువడిన నిప్పురవ్వలతో తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయి. అగ్నిప్రమాదంలో రూ. లక్షల నష్టం జరిగే అవకాశం ఉంది. ఇలాంటి ప్రమాదాలు జరగకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండి పండుగ జరుపు కోవాలని అధికారులు కోరుతున్నారు.

# కల్తీలకు కేరాఫ్ కారంపూడి..!

## కారంపూడిలో జోరుగా కల్తీ నూనె ప్యాకిట్ల అమ్మకం..

## ప్రజల ఆరోగ్యానికి భంగం కలిగిస్తున్న కొందరు కిరాణా వ్యాపారులు

## మామూళ్ల మత్తుకు అలవాటు పడి పట్టించుకోని ఫుడ్ ఇన్స్పెక్టర్, తునికలు కొలతల శాఖ అధికారులు




కారంపూడి, మేజర్ న్యూస్: కల్తీలకు కేరాఫ్ గా మారింది పల్నాడు రణక్షేత్రం కారంపూడి. నరసరావుపేట కేంద్రంగా తయారు అవుతున్న నకిలీ నూనె ప్యాకిట్లు అమ్మకం కారంపూడిలో కలకలం రేపుతుంది. కొందరు కిరాణా షాపు యజమానులు భారీ ఎత్తున ఈ నూనెను అమ్మి సొమ్ము చేసుకుంటూ అతి కొద్ది కాలంలోనే లక్షాధికారులుగా మారుతున్నారు. ఈ నకిలీ నూనె ప్యాకిట్ల వ్యాపారులకు ప్రజల ఆరోగ్యం గురించి పట్టనేపట్టదు. ఎవరు ఎలా పోతే మాకు ఏంటి అని కారంపూడిలోని బడా కిరాణా వ్యాపారులు కొందరు ఈ నూనెను అమ్మి సొమ్ము చేసుకుంటున్నట్లు తెలుస్తుంది. నూనె అనేది నిత్యం మనం ఆహార పదార్థాలలో వినియోగిస్తాం బి.టీ విత్తనాలతో తయారు అయ్యే నూనె వాడితే ప్రజలు అనారోగ్యానికి గురవుతారు. ఇటీవల కాలంలో పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేటలో ఈ నకిలీ నూనె ప్యాకిట్లు పట్టుపడటం జరిగింది. కారంపూడి కేంద్రంగా కొందరు కిరాణా వ్యాపారులు అధికారులకు మమ్ముళ్లు ఇస్తూ యద్దేచ్ఛగా వారి వ్యాపారాలను కొనసాగిస్తున్నట్లు సమాచారం. కారంపూడిలోని పెద్దపెద్ద హొటళ్ళు, రెస్టారెంట్లు, ఫాస్ట్ ఫుడ్ వ్యాపారులకు ఈ నకిలీ నూనె ప్యాకిట్లు కిరాణా వ్యాపారులు జోరుగా అమ్ముతున్నట్లు కారంపూడిలో ప్రచారం జరుగుతుంది. అంతేకాకుండా బిటీ పత్తివిత్తనాలు తదితర వాటితో ఆయిల్ తీసి వాటిని ప్రముఖ బ్రాండ్లతో షాపులకు కూడా కిరాణా వ్యాపారులు అందిస్తున్నారు. కారంపూడి మండలంలో ఈ నూనె ప్యాకిట్ల అమ్మకం జోరుగా సాగుతున్న సంబంధిత అధికారులు నకిలీ నూనె వ్యాపారులకు అండగా మద్దత్తుగా ఉంటున్నారన్న విమర్శలు కూడా జోరుగా వినిపిస్తున్నాయి. అంతేకాకుండా తునికలలో కూడా ఇక్కడ నూనె ప్యాకిట్లలో వ్యత్యాసం కనబడుతుందని పలువురు వాపోతున్నారు. వాస్తవంగా ఆయిల్ ప్యాకెట్ ఒక లిటిల్ అని కిరాణాషాపుల వారు విక్రాయిస్తుండగా లీటర్ కి 925 గ్రాములు ఉండవలసి ఉండగా 796, 810 గ్రాములు మాత్రమే ఉంటూ అధిక ధరలతో అమ్మకాలు ఇక్కడ భారీగా జరుగుతున్నాయి. ఆహార భద్రత అధికారులు కానీ, తునికలు కొలతల అధికారులు కానీ ఏనాడు కారంపూడి కిరాణాషాపులలో దాడులు చేసిన సందర్భాలు ఎప్పుడు కూడా కనిపించని పరిస్థితి. ఇక్కడ కల్తీ నూనె వ్యాపారులు తుకంలో వ్యత్యాసంతో అమ్మే వ్యాపారులు ఆహార తనిఖీ అధికారులకు, తునికలు కొలతల శాఖ అధికారులకు భారీ మొత్తంలో నెలవారి మామూళ్లు అందిస్తున్నరన్నా ప్రచారం కూడా కారంపూడిలో జోరుగా వినిపిస్తుంది. ఇటీవల పల్నాడు ప్రాంతానికి చెందిన ఫుడ్ ఇన్స్పెక్టర్ కారంపూడి వచ్చి కిరాణాషాపులు తనికి చేయకుండా రెస్టారెంట్లను తనిఖీ చేసి కల్తీ నూనె వాడుతున్నారని ఒక రెస్టారెంట్ పై తుతూ మంత్రంగా కేసు నమోదు చేసి కారంపూడి రెస్టారెంట్ లో మామూళ్ల వసులు చేసుకొని గుట్టుచప్పుడు కాకుండా వెళ్లారని సమాచారం. కారంపూడి మండలంలో నరసరావుపేట కేంద్రం నుండి రవాణా అవుతున్న నకిలీ నూనె ప్రతి రెండు రోజులకి ఒకసారి రెండు మూడు వ్యానులకు సరిపడా ఆయిల్ అమ్ముడుపోతున్న నకిలీ నూనె పై అధికారులు మాత్రం ఎటువంటి చర్యలు చేపట్టకపోవడం గమనార్హం. ఒక వైపు ఆహార పదార్థాలలో ఇటువంటి కల్తీ నూనె వాడటం వలన ప్రజలు అనారోగ్యానికి గురి అవుతారన్న విషయం ఆహారభద్రత అధికారులకు, తునికలు కొలతల అధికారులకు తెలిసినప్పటికి తమ మామూళ్లు తమకు అందుతున్నాయి తమకు ఎందుకు లే అన్నట్లుగా పట్టిపట్టనట్లు సంబంధిత అధికారులు వ్యవహరిస్తున్నారు.

అంతేకాకుండా కారంపూడిలోని కిరాణాషాపు యజమానులు కొందరు నూనె ప్యాకిట్లు సీల్ వేసే మిషిన్లు కూడా రహస్యంగా వాడుతూ వీటి ద్వారా ప్రముఖ కంపెనీలకు చెందిన బ్రాండ్లలో ఆయిల్ను తగ్గిస్తు మళ్ళీ సీల్ చేస్తున్నారని దీని వలనే నూనె ప్యాకిట్లో భారీ వ్యత్యాసం కనపడుతుందని కొందరు వినియోగదారులు బహటంగానే విమర్శిస్తున్నారు. కల్తీ నూనెకు కేరాఫ్గా మారిన కారంపూడిలోని కొన్ని కిరాణాషాపుల పై విజిలెన్స్ అధికారులు రాష్ట్ర ఫుడ్ సేఫ్టీ అధికారులు, తునికల కొలతల శాఖల అధికారులు దాడులు నిర్వహించి నకిలీ నూనె ప్యాకిట్ల వ్యాపారుల ఆట కట్టించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడే విధంగా చర్యలు చెప్పట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు: యరపతినేని



పిడుగురాళ్ల టౌన్, మేజర్ న్యూస్: దీపావళి పండుగను పురస్కరించుకొని గురజాల మాజీ శాసనసభ్యులు యరపతి నేని శ్రీనివాసరావు ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. శనివారం ఆయన పండగ శుభాకాంక్షలు తెలుపుతూ ప్రకటన విడుదల చేశారు. ప్రజలందరూ సుఖసంతోషాల తో దీపావళి పండుగను జరుపుకోవాలని, అలాగే పాడి పంటలతో, అష్టైశ్వర్యాలతో తులతూగాలని కోరుకున్నట్లు పేర్కొన్నారు.

## నియోజకవర్గ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కాసు



పిడుగురాళ్ల టౌన్, మేజర్న్యూస్ నవంబర్11: గురజాల నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డి దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. శనివారం విలేకరులకు విడుదల చేసిన ప్రకటనలో ఆయన ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు తెలుపుతూ ప్రజలు సుఖసంతోషాలతోపండుగను జరుపుకోవాలని, అలాగేదీపావళి సంద ర్భంగా ప్రజలు తగుజాగ్రత్తలు పాటించాలని కోరారు.

## ప్రజలందరికీ దీపావళి పండుగ శుభాకాంక్షలు:ఎమ్మెల్యే బొల్లా



వినుకొండ మేజర్న్యూస్: నియోజకవర్గంలోని ప్రజలందరికీ దీపావళి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. వినుకొండ శాసనసభ్యులు బొల్లా బ్రహ్మనాయుడు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ దీపాల పండగ సరికొత్త కాంతితో ప్రతి ఒక్కరి జీవితం సుఖసంతోషాలతో దేదీవ్యమానంగా వెలిగిపోవాలని కోరుకుంటున్నానని ప్రతి కుటుంబం ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆ భగవంతుడిని కోరుకుంటూ మరోసారి దీపావళి పండుగ శుభా కాంక్షలు తెలిపారు.

## ఓటమి భయంతోనే వైసీపీ నాయకులు సామాజిక బస్సుయాత్ర: మద్దిరాల గంగాధర్



పెదకూరపాడు మేజర్న్యూస్: తెలుగుదేశం పార్టీ బీసీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మద్దిరాల గంగాధర్ మాట్లాడుతూ వైసిపి నాయకులు సామాజిక బస్సు యాత్ర పేరుతో ప్రజలకు ఏమి చేశామో చెప్పలేక ప్రతిపక్ష పార్టీ నాయకులపై నోరు పారేసుకుంటు న్నారని బీసీలకు చాలా చేశామని చెప్పుకుంటున్న జగన్మోహన్రెడ్డి ప్రభుత్వం బీసీలకు ఉన్న రిజర్వేషన్ ఎందుకు తగ్గించారని బీసీ కార్పొరేషన్ ఏర్పాటు చేసి గొప్పగా ఉద్ధరించామని చెబుతున్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ఏ ఒక్క బీసీ సామాజిక వర్గానికైనా, దళితుల కైనా ఒక్కరూపాయి అయినా నిధులు ఇచ్చారా, కనీసం కార్పొరేషన్ చైర్మన్ లకు కుర్చీలైనా ఇచ్చారా అని ప్రశ్నించారు. గత ప్రభుత్వ హయాంలో బీసీలలో గాని దళితులలో గాని కుల వృత్తుల వారు ఉంటే వారికి ఆదరణ పథకం కింద పనిముట్లు, ఆధునిక యంత్రాలు ఇచ్చారని వైసిపి ప్రభుత్వం ఏ సామాజిక వర్గానికి ఇచ్చిందో చెప్పాలని తెలిపారు.బీసీ సామాజిక వర్గానికి అధికంగా పదవులు ఇచ్చామని చెబుతూ వారిపై పెత్తనం మాత్రం జగన్మోహన్ రెడ్డి సామాజిక వర్గం చలాయిస్తోందని తెలిపారు. వైసీపీ పార్టీ అధికారంలోకి వచ్చినప్పుడు నుండి ఎక్కువగా బీసీలపై,దళితులపై దాడులు దౌర్జన్యాలు చేయడం, భూముల లాక్కోవడం వంటివి జరుగుతున్నాయని వైసిపి నాయకులు ఎక్కడ సామాజిక న్యాయం చేశారో తెలపాలన్నారు. వైసిపి పార్టీ అంటేనే బీసీల పైన దళితుల పైన దాడులు, దౌర్జన్యాలు చేసే పార్టీ అని, తెలుగుదేశం పార్టీ అంటే బీసీ,దళిత సామాజిక వర్గాల రాజకీయ,ఆర్థిక అభివృద్ధికి దోహదం చేసిన పార్టీ అని తెలిపారు. ఒక వైసీపీ నాయకుడు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి గెలుస్తాడు చంద్రబాబు చనిపోతారని అన్నాడని 2024 సంవత్సరంలో జరగ బోయే ఎన్నికలలో చంద్రబాబు గెలిచి ముఖ్యమంత్రి అయిన తర్వాత ఎవరు ఏమవుతారో అప్పుడు తెలుస్తుంది అని హెచ్చరించారు.

## తెలుగుదేశంపార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం



సత్తెనపల్లి ప్రతినిధి, మేజర్న్యూస్: సత్తెనపల్లి పట్టణంలోని రఘురాంనగర్లో ఉన్న "కన్నా" క్యాంపు కార్యాలయంలో ముప్పాళ్ళ మండల తెలుగుదేశం పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ సత్తెనపల్లి నియోజకవర్గ ఇన్చార్జి కన్నా లక్ష్మీనారాయణ హాజరై ప్రసంగించారు. "కన్నా" మాట్లాడుతూ"బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ" లోని టిడిపి సూపర్ సిక్స్ పథకాలు మహాశక్తి, అన్నదాత, పూర్ టు రిచ్, యువగళం, ఇంటింటికి నీరు, బీసీలకు రక్షణ చట్టం ఈ పథకాల వల్ల బాబు తోనే మన "భవిష్యత్తుకు గ్యారెంటీ" అని గ్రామాల్లోని ప్రజలకు వివరించే విధంగా కార్యకర్తలందరూ పనిచేయాలని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో ముప్పాళ్ళ మండల అధ్యక్షులు బత్తుల నాగేశ్వరరావు, క్లస్టర్ ఇన్చార్జులు, బూతు ఇన్చార్జులు, యూనిట్ ఇన్చార్జిలు, గ్రామ పార్టీ అధ్యక్షులు, ముప్పాళ్ళ మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సభను జయప్రదం చేయండి కార్యకర్తలకు సూచనలు ఇచ్చిన పిన్నెల్లి సోదరులు



రెంటచింతల మేజర్న్యూస్: మాచర్ల నియోజకవర్గంలో వరికపూడిసెల ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసేందుకు ఈ నెల 15న మాచర్లకు వస్తున్న ముఖ్యమంత్రి వైస్ జగన్మోహన్ రెడ్డి పల్నాటి ప్రజల అభిమానాన్ని చూపెడదామని ప్రభుత్వ విప్, పల్నాడు. జిల్లా అధ్యక్షులు, మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శనివారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పార్టీ నేతలతో సమావేశమై మాట్లాడారు. ఈ ప్రాజెక్టు వలన పల్నాడులో సుమారు 2 లక్షల ఎకరాలకు ఒక్క మాచర్ల ప్రాంతంలోనే అదనంగా 30 వేల హెక్టార్లకు సాగునీటితోపాటు ఈ ప్రాంత ప్రజల దాహార్తిని తీర్చవచ్చ న్నారు. 2019 సార్వత్రిక ఎన్నికల సమయంలో సీఎం జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన మాటకు కట్టుబడి ఈ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టి పల్నాటి ప్రజలకు కానుకగా ఇవ్వనున్నట్లు తెలిపారు. సీఎం జగన్ కు మాచర్ల నియోజకవర్గం ఎప్పుడూ అండగా ఉందనే విషయాన్ని గుర్తు చేశారు. నాలుగున్నర సంవత్సరాల పాలనలో దేశంలో ఏరాష్ట్రంలో అమలుచేయని విధంగా రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం అనేక సంక్షేమ పథకాలను అమలుచేశారన్నారు. సీఎం పాల్గొనే శంకుస్థాపన, సభ కార్యక్రమాలను విజయ వంతం చేయడానికి పార్టీ నాయకులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో పల్నాడు. బాపట్ల, ప్రకాశం జిల్లాల వైస్సార్ సీపీ యువజన విభాగం జోనల్ ఇంచార్జి పార్టీ రాష్ట్ర యువజన ప్రధాన కార్యదర్శి పిన్నెల్లి వెంకటరామిరెడ్డి, జడ్పీ వైస్ చైర్మన్ శౌరిరెడ్డి నర్సిరెడ్డి, జడ్పీటీసీ మాజీ భాస్కర్ రెడ్డి, ఎంపీపీ దాసరి చొడేశ్వరి, ఇంచార్జ్ సర్పంచ్ పేర్ల ముత్తయ్య, పమ్మి సీత రెడ్డి, గొట్టం బ్రహ్మారెడ్డి, మండలంలోని వైయస్సార్సీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నవరత్నాల హామీలు నెరవేర్చిన సీఎం జగన్ : భవనం వంశీ రెడ్డి



పొన్నూరు ప్రతినిధి మేజర్ న్యూస్ : ఎన్నికల నవరత్నాల హామీలను నెరవేర్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని మండల జెసిఎస్ కన్వీనర్, దండమూడి గ్రామ సర్పంచ్ భవనం వంశి రెడ్డి అన్నారు.వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో భాగంగా.. పొన్నూరు మండలం ములుకుదురులో శుక్రవారం ఎమ్మెల్యే కిలారి రోశయ్య నాయకత్వంలో ఆయన ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పార్టీ జెండా ఆవిష్కరించి ఇంటింటికి తిరిగి ప్రతి కుటుంబానికి ఏర్పడిన లబ్ధిని గురించి వివరించి చెప్పి ప్రతి ఒక్క కుటుంబానికి మంచి జరిగితేనే మమ్మల్ని ఆశీర్వదించండి అని గ్రామ ప్రజలను కోరారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాలుగున్నర ఏళ్ళ పాలనలో ప్రజలకు ఏం చేశామో డిస్ ప్లే బోర్డులను ఏర్పాటు చేసి చెప్పే దమ్ము, ధైర్యాన్ని గౌరవ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి కల్పించారని స్థానిక వైసిపి మండల నాయకులు పేర్కొన్నారు. సచివాలయ పరిధిలో ఏర్పాటు చేసిన వై ఏపీ నీడ్స్ జగన్ కార్య క్రమంలో పార్టీ శ్రేణులు పాల్గొని వైసీపీ జెండా ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అక్కడ అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలుపై ఏర్పాటు చేసిన డిస్ప్లే బోర్డులను ఆవిష్కరించారు. ప్రజలతో మమేకమై వారికి సీఎం జగనన్న పాలనలో జరిగిన మంచి గురించి తెలియజేశారు. ఈ సందర్భంగా మండల వైసీపీ నాయకులు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో డ్వాక్రా, రైతు రుణమాఫీ చేస్తామని చేయలేదన్నారు. నిరుద్యోగ భృతి హామీ నెరవేర్చ లేదన్నారు. 600కి పైగా హామీలు ఇచ్చి ప్రజల్ని మోసం చేసిందన్నారు. కానీ సీఎం జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన నాటి నుంచే నవరత్నాల హామీలను అమలు చేశారన్నారు. కరోన లాంటి క్లిష్ట పరిస్థితుల్లో కూడా సంక్షేమ పథకాలు ఆపలేదన్నారు. అందుకే ఏపీకి జగనన్నే అవసరం అన్నారు. ఇప్పుడు ఎన్నికల ముందు కల్లబొల్లి మాటలు చెప్పే వారిని నమ్మవద్దని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్,ఎంపీటీసీలు కందుల దుర్గాదేవి, కందుల సరోజినీ, రాష్ట్ర ఇరిగేషన్ శాఖ డైరెక్టర్ దాసరి నారాయణరావు ,మండల పార్టీ అధ్యక్షులు రుద్రపాటి ఆదిశేషులు, రూరల్ జెసిఎస్ కన్వీనర్, దండమూడి సర్పంచ్ భవనం వంశీ రెడ్డి, పార్టీ గ్రామ నాయకులైన కందుల సుబ్బారావు, కందుల వెంకటేశ్వరావు , దాసరి శివరామకృష్ణ, తదితర పార్టీ నాయకులు, పార్టీ శ్రేణులతో పాటు ఎంపీడీవో శ్రీనివాస రావు, గ్రామ సచివాలయ సిబ్బంది, వాలంటీర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 15న పొన్నూరులో జరిగే సామాజిక సాధికార బస్సు యాత్రను జయప్రదం చేయాలి



పొన్నూరు ప్రతినిధి మేజర్ న్యూస్ : రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలు, చేస్తున్న అభివృద్ధి గురించి వివరించేందుకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన సామాజిక సాధికార బస్సుయాత్ర ఈనెల 15వ తేదీ సాయంత్రం నాలుగు గంటలకు పొన్నూరు చేరుకుంటుందని దీనిని జయప్రదం చేయాలని స్థానిక ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య పిలుపునిచ్చారు. శనివారం పొన్నూరు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రతినిధులు, సర్పంచులు ఎంపీటీసీలకు చేసిన సమావేశంలో ఆయన అధ్యక్షత వహించి ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోశయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతిపక్ష పార్టీలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీపై ,ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పై బురద చల్లే విధంగా వక్ర భాష్యం చేస్తున్నారని ఆరోపించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు చేపట్టిన సంక్షేమ పథకాలు చూసి జీర్ణించుకోలేక వారి మనుగడ కోసం విమర్శలు చేయటం రాజకీయ దిగజారుడుతనానికి నిదర్శనం అన్నారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విజయం కోసం ప్రతి ఒక్కరు శక్తివంతం లేకుండా కృషి చేయాలి అన్నారు. ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి అండదండలుగా నిలిచి ఆశీస్సులు అందించాలని, పొన్నూరులో తన గెలుపు కోసం ప్రతి ఒక్కరు సైనికుల పని చేయాలన్నారు. పార్టీ పురోభివృద్ధి కోసం పనిచేసే కార్యకర్తలకు సైతం ఎల్లప్పుడూ గుర్తింపు ఉంటుంది అన్నారు. ఈ నెల 15వ తేదీన పొన్నూరులో జరిగే సామాజిక సాధికార బస్సుయాత్ర సభలో ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్, రాజ్యసభ సభ్యులు ఆళ్ల అయోధ్యరామిరెడ్డి, మోపిదేవి వెంకటరమణారావు, ప్రముఖ సినీనటుడు ఆలీ, మంత్రి ధర్మాన ప్రసాదరావు, బాపట్ల ఎంపీ నందిగాం సురేష్, జూపూడి ప్రభాకర్, ఆదిమూలపు సురేష్, ఆఫీస్ ఖాన్, ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్, తదితరులు ముఖ్య అతిథులుగా ఈ యాత్రలో పాల్గొంటారని తెలిపారు. ఈ సమావేశాన్ని విజయవంతం చేసేందుకు నియోజకవర్గంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సర్పంచులు, ఎంపీటీసీలు పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఏఎంసి చైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు, స్టేట్ ఇరిగేషన్ బోర్డు డైరెక్టర్ దాసరి నారా యణరావు, స్టేట్ మైనార్టీ కమిషన్ సభ్యులు షేక్ సైపుల్ల, జిల్లా వైసీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు పెరికల కృష్ణ మోహన్, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు బొద్దులూరి రంగారావు, పట్టణ, మండల వైసీపీ అధ్యక్షులు ఎంఏ మొహ మ్మద్, రుద్రపాటి ఆదిశేషు, పట్టణ, మండల జేసిఎస్ కన్వీనర్లు అమెరినేని సాంబశివరావు, భవనం వంశీ రెడ్డి, అంజుమన్ కమిటీ అధ్యక్షులు షేక్ మాము, మాజీ కౌన్సిలర్లు షేక్ షర్మిల, ఎం అనిలా కుమారి, లతోపాటు మోపర్తి ప్రమీల, నియోజవర్గంలోని ఎంపీటీసీలు, సర్పంచులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# అమరావతి సృష్టికర్త చంద్రబాబు

## ఏకైక రాజధాని అమరావతి నిర్మాణం చంద్రబాబు తోనే సాధ్యం

## దళిత జేపీసీ నేత పులిచిన్న



తుళ్లూరు మేజర్ న్యూస్ : అమరావతి నగర నిర్మాణ సృష్టికర్త మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని అదే విధంగా అమరావతి నగరాన్ని నిర్మించేందుకు తిరిగి మరల ముఖ్యమంత్రిగా పీఠాన్ని అధిరోహిస్తాడని దళిత జేఏసీ నేత తెలుగుదేశం పార్టీ తాడికొండ నియోజకవర్గ నాయకులు పులిచిన్న పేర్కొన్నారు శనివారం ఉద్దండరాయునిపాలెం లోని అమరావతి రైతు ఆయన పాల్గొన్నారు రైతులు చేస్తున్న అమరావతి ఉద్యమ పోరుబాట 1425వ రోజు కు చేరుకుంది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరావతే ఏకైక రాజధానిగా ఉండాలని మరియు అమరావతి సృష్టికర్త, నవ్యాంధ్ర తొలి ముఖ్యమంత్రి ,సంపద సృష్టికర్త ,ప్రజల ఆపద్బాంధవుడు ,తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు మద్దతు తెలియజేస్తూ ఉన్నామని అన్నారు చంద్రబాబు నాయుడు ని మళ్లీ అక్రమంగా ఈ ప్రభుత్వం అరెస్టు చేయాలని కుట్రలు పన్నుతుందని , ఎన్ని కుట్రలను పన్నిన రాష్ట్ర ప్రజలంతా ఏకమై తిప్పి కొడతారని తెలిపారు 73'సంవత్సరాల నుంచి నిరంతరం ప్రజల కొరకు శ్రమిస్తున్న శ్రామికుడు , రాష్ట్ర ప్రజల శ్రేయస్సు మరియు అభివృద్ధి లక్ష్యంగా నిరంతరం ప్రజా సేవ కొరకు పని చేస్తున్న ప్రజా నాయకుడు నారా చంద్రబాబునాయుడు అని కొనియాడారు ,ఒకవైపు తండ్రి మరోవైపు కుమారుడు నారా లోకేష్ నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజల సమస్యలు తెలుసుకుంటున్నా నిజమైన ప్రజానాయకులని అదేవిధంగా మన రాష్ట్ర రాజధాని అమరావతి నిర్మించుకోవాలన్నా, రాష్ట్రంలోని యువతకు ఉద్యోగ ఉపాధి కావాలన్నా ,మన రాష్ట్రానికి పెట్టుబడులు రావాలన్నా, రాష్ట్రం అప్పుల ఊబిలో నుంచి అభివృద్ధి బాటలోకిరావాలన్నా, మనమందరం కలిసి రానున్న రోజుల్లో ఈ సైకో ప్రభుత్వానికి బుద్ధి చెప్పి,మనందరి క్షేమం కోరే నారా చంద్రబాబునాయుడు గెలిపించుకొని ముఖ్యమంత్రిని చేసి మన రాష్ట్రాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు

# మహానుభావుల ఫోటోలను, కొటేషన్లను తొలగించండి

తుళ్లూరు మేజర్ న్యూస్ : వై ఏపీ నీడ్స్ జగన్ అంటూ వైకాపా కోట్ల రూపాయల ఖర్చుతో మల్టీ కలర్ బుక్ లెట్స్ ప్రచురిస్తోందని, ఇందులో మహనీయుల పేర్లు, మహానుభావుల కొటేషన్లను వాడుతోందని, వాటిని వెంటనే తొలగించాలని అమరావతి బహుజన ఐకాస అధ్యక్షులు పోతుల బాలకోటయ్య డిమాండ్ చేశారు. ఈమేరకు శనివారం ఆయన మీడియాకు ప్రకటన విడుదల చేశారు. జగనే ఎందుకు కావాలి అంటూ రాష్ట్ర ప్రభుత్వం కొత్త అబద్దాలకు తెరలేపిందని, 24 పేజీల ప్రచార పుస్తకాలలో మహనీయులైన జాతిపిత మహాత్మా గాంధీ, రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం, నోబెల్ బహుమతి గ్రహీతలు అమర్త్యసేన్, అభిషేక్ బెనర్జీ, ఆర్బీఐ మాజీ గవర్నర్ రఘురామ రాజన్ వంటి వారి పేర్లను, ఫోటోలను, కొటేషన్లను వాడుతూ దుర్వినియోగానికి పాల్పడుతోందని ఆరోపించారు. వెంటనే మహానుభావుల పేర్లను తొలగించాలని డిమాండ్ చేశారు. లేకపోతే వారి ఆత్మలు క్షోభిస్తాయని విచారం వ్యక్తం చేశారు.దేశ చరిత్రలో, చరిత్ర పుటల్లో, విప్లవం వంటి పదాలను కూడా వాడే నైతిక అర్హత లేదన్నారు. మహానుభావుల పేర్లకు బదులుగా రావణాసురుడు, బకాసురుడు, కుంభకర్ణుడు, దుర్యోధనుడు, దుశ్శాసనుడు, తానీషా, ఔరంగజేబు వంటి పేర్లను, వారి ఫోటోలను బుక్ లెట్‌లో వాడుకుంటే ఉత్తమంగా, సముచితంగా ఉంటుందని సలహా ఇచ్చారు. తండ్రి వైఎస్ఆర్ ఫోటోకు మంగళం పక్కన పెట్టి, చెల్లిని, తల్లిని దూరంగా పెట్టి, బాబాయి వివేకానంద రెడ్డి హత్య కేసులో న్యాయం చేయని ముఖ్యమంత్రి గూర్చి సలహాదారు సజ్జల ఎంత చెప్పినా దయ్యాలు వేదాలు వల్లించినట్లే అని బాలకోటయ్య అభిప్రాయపడ్డారు.

# కావూరి ఆకస్మిక మృతికి నరేంద్ర కుమార్ సంతాపం



పొన్నూరు ప్రతినిధి మేజర్ న్యూస్ : పొన్నూరు మండలం దొప్పలపూడి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త కావూరి శ్రీనివాసరావు సాయంత్రం హఠాత్ మరణం చెందారు. శనివారం సమాచారం తెలుసుకున్న తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సంగం డెయిరి చైర్మన్ ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్ శ్రీనివాసరావుపార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. మృతి గల కారణాలు కుటుంబ సభ్యులు అడిగి తెలుసుకుని విచారం వ్యక్తం చేసి, వారి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అబ్దుల్ కలాం ఆజాద్ సేవలు వెలకట్ట లేనివి



పొన్నూరు ప్రతినిధి మేజర్ న్యూస్ : స్వాతంత్ర్య సమర యోధుడు, భారత ప్రభుత్వ తొలి విద్యాశాఖామంత్రి, మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా శనివారం పొన్నూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అబ్దుల్ కలాం ఆజాద్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. సమావేశంలో పలువురు వక్తలు మాట్లాడుతూ అబ్దుల్ కలాం ఆజాద్ విద్యా రంగానికి అందించిన సేవలు మరుపు రాని ఉన్నారు. అబ్దుల్ కలాం ఆజాద్ చిత్రపటానికి పలువురు టిడిపి నాయకులు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఆకుల సాంబశివరావు, పొన్నూరు పట్టణ టౌన్ అధ్యక్షులు పటాన్ అహ్మద్ ఖాన్, మండల పార్టీ అధ్యక్షులు బండ్లమూడి బాబురావు, మాదాల వెంకటేశ్వరరావు, బొర్రు రామారావు, పొన్నూరు నియోజకవర్గ ఎస్ సి సెల్ అధ్యక్షులు ఎద్దు సోంబాబు, నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఫిరోజ్ ఖాన్, చలంశెట్టి సీతారామయ్య, లక్ష్మీనారాయణ, కొండవీటి సుబ్రహ్మణ్యం, విజయ్, ఆరె వరప్రసాద్, భాస్కర్, తోటకూర నరేష్, రాంబాబు, యేసు దయమ్మ, అనిల్, ధర్మారావు, ఎం డి గౌస్, కరిముల్లా బాజీ, బాజీ సాహెబ్, ఇస్మాయిల్, రషీద్, జానీ, సుబ్బారెడ్డి, ఎస్.శ్రీనివాసరావు, యరసాని శ్రీరామ మూర్తి, అనిశెట్టి వీరబాబు, అడప శ్రీను, కిషోర్, తెలుగుదేశం పార్టీ నాయకులు, అభిమానులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వెంకన్న సన్నిధిలో మాజీ మంత్రి డొక్కా



తుళ్లూరు మేజర్ న్యూస్ : రాజధాని ప్రాంతమైన తుళ్లూరు మండలం వెంకటపాలెంలో కొలువైన తిరుమల తిరుపతి దేవస్థానంను మాజీ మంత్రి గుంటూరు పార్లమెంటరీ వైసిపి అధ్యక్షులు డొక్కా మాణిక్య వరప్రసాద్ సందర్శించారు శనివారం దేవదేవుడైన శ్రీ వెంకటేశ్వర స్వామి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాలను ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంకటేశ్వర స్వామి కరుణా కటాక్షంలో ఈ రాష్ట్ర ప్రజలపై ఉండాలని అదేవిధంగా రాష్ట్రం అభివృద్ధి పథంలో సంక్షేమ ఫలాలను పేదలకు అందించే విషయంలో జగన్మోహన్ రెడ్డి చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు ఈ కార్యక్రమంలో వైసిపి సీనియర్ నేతలు భోగినేని అప్పారావు నాయుడు నాగేశ్వరరావు గాదె నాగేశ్వరరావు మాదల మహేంద్ర సుంకర శీను తదితరులు పాల్గొన్నారు. తాడికొండ నియోజకవర్గం, తుళ్లూరు మండలం, వెంకటపాలెంలో గల టిటిడి వారి నిర్మించిన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయం సందర్శించి, ప్రత్యేక పూజలు చేసి, అనంతరం భక్తులకు అన్నదాన సంతర్పణ కార్యక్రమంలో పాల్గొన్న గుంటూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ మంత్రివర్యులు డొక్కా మాణిక్యవరప్రసాద్ గారు , మరియు పార్టీ నాయకులు.

## తాడేపల్లిలో రెచ్చిపోతున్న గంజాయి బ్యాచ్

**ఎన్టీఆర్ కట్ట పై గంజాయి మత్తులో యువకులు హల్చల్**

**సీఎం ఇంటి సమీపంలోలో జరిగిన ఘటన**

**యువకుడి పై దాడి చేసిన గంజాయి బ్యాచ్**

తాడేపల్లి మేజర్ న్యూస్ : తాడేపల్లిలో గంజాయి బ్యాచ్ రెచ్చిపోతున్నది. పోలీసులు కేసులు నమోదు చేస్తున్నప్పటికీ వారి ఆగడాలు తగ్గడం లేదు. నిత్యం ఏదో ఒక చోట ఈ బ్యాచ్ దౌర్జన్యాలు పెచ్చురిల్లి పోతున్నాయి. ఎన్టీఆర్ కట్ట పై గంజాయి బ్యాచ్ యువకులు గంజాయి మత్తులో శుక్రవారం రాత్రి హల్చల్ చేశారు. ముఖ్యమంత్రి నివాస ప్రాంతానికి సమీపంలోని ఈ ఘటన చోటుచేసుకుంది. ఒక యువకుడు పై గంజాయి బ్యాచ్ దాడికి పాల్పడింది. అడ్డు వచ్చిన అతని భార్యపై కూడా చేయి చేసుకున్నారు. ఈ ఘటనపై తాడేపల్లి పోలీసు స్టేషన్లో బాధితులు ఫిర్యాదు చేశారు.రాత్రి దాదాపు 15 మంది వరకు యువకులు గంజాయి సేవించి రోడ్డు పై గందరగోళం చేసి బయ భ్రాంతులకు గురి చేస్తున్నారు. దగ్గర లోనే సీఎం క్యాంపు కార్యాలయం ఉన్నా కాని అక్కడ సెక్యూరిటీ ఎవరు పట్టించు కోవటం లేదని బాధితులు స్థాని కులు ఆరోపిస్తున్నారు. ఏమైనా సాక్షాత్తు ఏపీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ ఇంటి సమీపంలోనే ఇటువంటి గంజాయి బ్యాచ్ ఆగడాల ఘటనలు తరచుగా చోటు చేసుకోవడంపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విమర్శి స్తున్నారు.

## గాజా పై ఇజ్రాయిల్ దాడులు అమానుషం



పెదకాకాని మేజర్ న్యూస్ : వామపక్షాల పిలుపుమేరకు గాజాపై ఇజ్రాయిల్ జరుపుతున్న దాడులను ఖండిస్తూ శనివారం పెదకాకాని ఎన్టీఆర్ ధర్నా చౌక్ వద్ద నిరసన కార్యక్రమం జరిపారు ఈ కార్యక్రమానికి గుంటూరు జిల్లా మహిళా సమైక్య కార్యదర్శి రెంటాల కుమారి అధ్యక్షత వహించగా పొన్నూరు నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ పెదకాకాని మండల సిపిఎం కార్యదర్శి నన్నపనేని శివాజీ మాట్లాడుతూ ఉగ్రవాదులు తమ పౌరులను కిడ్నాప్ చేశారని వంకతో గాజాపై ఇజ్రాయిల్ దేశం జరుపుతున్న యుద్ధాన్ని తీవ్రంగా ఖండించారు అమెరికా కనుసన్నల్లో ఇజ్రాయిల్ దాడులు చేయటం అమానుసమన్నారు అమెరికా సామ్రాజ్యవాద యుద్ధ సామాగ్రి వ్యాపారం కోసం యుద్ధాలను ప్రేరేపించి గాజా పై జరుగుతున్న యుద్ధాన్ని సమర్థిస్తూ ఇజ్రాయిల్ దేశానికి యుద్ధ సామాగ్రి అమ్ముకుంటూ గాజా లోని ప్రజలను నరకయాతరకు గురి చేస్తు హాస్పిటల్స్ పై మరియు జనవాసాలపై బాంబుల వర్షాలు కురిపిస్తూ ప్రజల ప్రాణాలను బలికొంటున్న ఈ యుద్ధాన్ని వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు ఈ యుద్ధాన్ని ఇంతటితో ఆపివేయాలని భారతదేశం తరపున ప్రధాని నరేంద్ర మోడీ కూడా గాజాకు అండగా నిలవాలని సంపూర్ణంగా యుద్ధాన్ని నిలిపివేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వెనుగండ్ల సిపిఐ కార్యదర్శి బుల్లా బాబురావు సిపిఎం పెదకాకాని గ్రామ కార్యదర్శి కోటిపల్లి సత్యనారాయణ దర్శి లింగారావు సిహెచ్ విజయలక్ష్మి రామిశెట్టి శ్రీనివాసరావు బుల్లా వీరయ్య దుర్గం కోట్లు బాబురావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మల్లేశ్వర స్వామి ఆలయంలో కార్తీకమాస ఏర్పాట్లు పూర్తి

పెదకాకాని మేజర్ న్యూస్ : పరమశివునికి అత్యంత ప్రీతికర కార్తీకమాసమున పెదకాకాని శ్రీ మల్లేశ్వరస్వామి వారి దేవస్థానములో ది. 14-11-2023 మంగళవారము నుండి 12-12-2023 మంగళవారము వరకు కార్తీకమాస పర్వదినములు సందర్భముగా భక్తులకు శ్రీ స్వామి వారి దర్శనము తర్వితగతిన దర్శించుకొనుటకు ప్రత్యేక క్యూ లైన్లు, క్యూ లైన్లులో ఉన్న భక్తులకు త్రాగు నీరు, మజ్జిగ మరియు పాలు ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకొనుచున్నామని, భక్తుల రద్దీ దృష్ట్యా శాంతి భద్రతలు నిమిత్తం పోలీసుశాఖ వారిని మరియు అగ్నిమాపకశాఖ వారిని, పంచాయితీశాఖ వారిని మరియు ఆరోగ్యశాఖల సిబ్బంది సేవలు వినియోగించుకొనుట జరుగునని దేవస్థాన సహాయకమీషనరు శ్రీ యన్. శ్రీనివాసరెడ్డి పాలకమండలి ఛైర్మన్ అమ్మిశెట్టి శివశంకరరావు తెలిపారు. గుంటూరు జిల్లా శైవ క్షేత్రాలలో అత్యంత ప్రఖ్యాతి గాంచిన శ్రీ మల్లేశ్వరస్వామి వారి సన్నిధికి కార్తీకమాసములో వేలాది మంది భక్తులు శ్రీ మల్లేశ్వరస్వామి వారి దర్శనమునకు విచ్చేయు ఆవకాశం ఉన్నందున ప్రత్యేక ఏర్పాట్లు అనగా భక్తులకు ప్రత్యేక క్యూ లైన్లు, చలువ పందిళ్ళు, వసతి సౌకర్యములు,




త్రాగు నీరు సౌకర్యములు, మరియు ప్రత్యేక అదనపు సిబ్బందితో శానిటేషన్ సౌకర్యములు నిరంతరము పర్యవేక్షణ చేయబడునని, స్వామి వారి దర్శనమునకు విచ్చేయు భక్తులకు శ్రీ స్వామి వారి అన్నప్రసాదము స్వీకరించుటకు తగు ఏర్పాట్లు జరుగుచున్నవని, ఆలయ ప్రాంగణములో మైకు ద్వారా ఎప్పటికప్పుడు నిరంతరము భక్తులకు సూచనలు, తగు సమాచారము తెలియజేయబడునని, భక్తులకు తగు సమాచారము తెలుపు విధముగా ఫెక్స్ బోర్డులను ఏర్పాటు చేసియున్నామని, అంత్రాలయ అభిషేకముల భక్తుల దర్శనార్ధం ప్రత్యేకమైన క్యూలైన్లు ఏర్పాటు చేయబడునని, అభిషేకములు ప్రత్యేకముగా అభిషేక మండపము నందు నిర్వహించబడునని, పోలీసు శాఖ వారి సహాకారముతో శాంతిభద్రతలు పర్యవేక్షించబడునని, ఆలయ ప్రాంగణములో ఆది, సోమవారములు, పర్వదినముల నందు స్థానిక వైద్య అరోగ్య శాఖ సిబ్బంది ద్వారా భక్తులకు అవసరమైనప్పుడు ఉచిత వైద్య సదుపాయములు అందించబడునని, కార్తీకమాసము పర్వదినములైన పౌర్ణమి పర్వదినము రోజున కోటి దీపోత్సవ కార్యక్రమము నిర్వహించబడునని, కార్తీక పర్వదినములలో ప్రత్యేక పూల అలంకారము, ఆలయమునకు విద్యుత్ దీపాలంకరణ చేయుట జరుగునని కార్యనిర్వహణాధికారి తెలిపారు భక్తులందరూ కార్తీకమాస పర్వదినముల నందు పెదకాకాని శ్రీ మల్లేశ్వరస్వామి వారి క్షేత్రమునకు విచ్చేసి శ్రీ స్వామి వారిని అత్యంత భక్తి శ్రద్ధలతో దర్శించుకొని శ్రీస్వామి వారికి అభిషేకములు జరిపించుకొనవలసినదిగా దేవస్థాన సహాయకమీషనరు మరియు కార్యనిర్వహణాధికారి యన్.శ్రీనివాసరెడ్డి, ధర్మకర్తలమండలి ఛైర్మన్ శ్రీ అమ్మిశెట్టి శివశంకరరావు భక్తులకు విజ్ఞప్తి చేసినారు.

## మీ జన్మదినం - కావాలి సంతోషమయం : లేళ్ల అప్పిరెడ్డి



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : మాట చెప్పడం.. హామీ ఇవ్వడం.. వాగ్దానం చేయడం.. పేరేదైనా కానీ... అది చాలా సులువు. కానీ దాన్ని నిలబెట్టుకోవడమే చాలా కష్టం. అలాంటి కష్టాన్నే ఇష్టంగా స్వీకరించడం ప్రభుత్వ విప్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి స్టైల్. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీనే నా కుటుంబం.. పార్టీ కార్యకర్తలు, అభిమానులే నా కుటుంబ సభ్యులని లేళ్ళ అప్పిరెడ్డి సమయం దొరికినప్పుడల్లా బాహాటంగా చెప్పే సంగతి అందరికి తెలిసిందే. కేవలం చెప్పడం మాత్రమే కాదు. అవసరమైనప్పుడల్లా వారిని ఆదుకుంటూ ఆచరణలో చేసి చూపించారు. తద్వారా తనకు కులం, మతం, ప్రాంతం లేదని నిరూపించుకున్నారు. స్ఫూర్తి ఫౌండేషన్ పేరిట వేలాది మంది విద్యార్థులకు ఉచిత కోచింగ్‌లు ఇప్పించినా.. నిరుపేదల ఉన్నత విద్యకు ఊతంగా నిలిచినా.. ఉదారంగా పాఠ్యపుస్తకాలు, మెటీరియల్ పంచినా.. కరోనా కల్లోల సమయంలో అనేక మందికి ఆర్థిక సాయాలు చేసినా.. నిత్యావసరాలు, కూరగాయలు, బియ్యం వగైరాలు ఉచితంగా అందజేసినా.. అవన్నీ ఆ కోవలోకే వస్తాయనడంలో ఎలాంటి సందేహమూ లేదు. దీనికి ముందు గుంటూరులోని భజరంగ్ జూట్‌మిల్ 3వేల మంది కార్మికులతో కళకళలాడుతూ పనిచేసిన సమయంలో దాని గుర్తింపు సంఘం అధ్యక్షుడు హోదాలో సదరు కార్మికుల ప్రతి కష్టంలో ఆయన అండగా నిలిచారు. కార్మికులు మృతి చెందితే వారి కుటుంబ సభ్యులకు ఆర్థిక వనరుగా మారారు. కార్మికుల కుటుంబాలలోని ఆడ పిల్లల వివాహాలకు సైతం ఆయన ఉదాత్త హృదయంతో విధిగా నగదు సాయం చేసేవారు. వారి పిల్లల ఉన్నత చదువుల విషయంలో అయితే ఇక చెప్పనక్కర్లేదు. ఆ తర్వాత ఆసియాలోనే అతిపెద్దదైన గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ (మిర్చియార్డు) ఛైర్మన్ హోదాలో అన్నదా తల సంక్షేమానికి ఆకాశమే హద్దుగా కృషి చేశారు. దూర ప్రాంతాల నుంచి వచ్చే రైతులకు రాజన్న భోజనం పేరిట ఉచితంగా కడుపు నింపి అన్నదా తలకే అన్నదాతగా వినుతికెక్కారు. ఇదంతా అందరికీ తెలిసిందే అయినా ఇప్పుడెందుకు మళ్ళీ చెప్పుకోవాల్సి వచ్చిందంటే... తాజాగా లేళ్ళ అప్పిరెడ్డి తనదైన శైలిలో ఓ కొత్త కాన్సెప్ట్‌కు శ్రీకారం చుట్టారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులకు ఒక తీపి కబురు చెప్పారు. గుంటూరులోని పార్టీ శ్రేణుల పుట్టినరోజు వేడుక లను ఇకపై బృందావన్ గార్డెన్స్‌లోని తన క్యాంపు కార్యాలయంలో తానే స్వయంగా నిర్వహిస్తానని తెలిపి ఇటు పార్టీ శ్రేణులు అటు అభిమానుల్లో ఆనందం నింపారు. దీనిపై గుంటూరు అర్బన్ బ్యాంక్ డైరెక్టర్, పార్టీ గుంటూరు క్లస్టర్ - 4 అధ్యక్షుడు బందా రవీంద్రనాథ్ మీడియాతో మాట్లా డుతూ, దీన్ని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులంతా సంతోషించాల్సిన అంశంగా అభివర్ణిం చారు. కులమతాలకు అతీతంగా అందరివాడైన లేళ్ళ అప్పిరెడ్డి కార్యకర్తలు, అభిమానులకు ఇస్తున్న గుర్తింపు, గౌరవంగా భావించి దీన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. క్యాంపు కార్యాలయంలో పుట్టినరోజు వేడుకలు జరుపుకోదలిచిన వారు 3 రోజులు ముందుగా 9849470285 నెంబర్‌కు ఫోన్ చేసి వివరాలు తెలియచేయాలని ఆయన తెలిపారు. లేళ్ళ అప్పిరెడ్డి ఆధ్వర్యంలో.. తమ తోటి పార్టీ సహచ రుల సమక్షంలో పుట్టినరోజు పండుగను సంబరం గా.. శోభాయమానంగా.. జరుపుకోవాలని మన స్ఫూర్తిగా కోరుతున్నట్లు ఆయన వెల్లడించారు. తద్వారా "మీ జన్మదినం - కావాలి సంతోషమ యం" అని బందా రవీంద్రనాథ్ శుభం పలికారు.

## 15న ఏపీటీఎఫ్ తలపెట్టిన చలో విజయవాడను జయప్రదం చేయాలి

పొన్నూరు ప్రతినిధి మేజర్ న్యూస్: అపరిష్కృతంగా ఉన్న దీర్ఘ కాలిక ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈనెల 15న ఏపీటీఎఫ్ ఇచ్చిన పిలుపుమేరకుచలో విజయవాడ మహాధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పొన్నూరు ఏపీటీఎఫ్ మండల శాఖ తీర్మానించింది. ఈ మేరకు శనివారం పొన్నూరు ఏపీటీఎఫ్ ప్రాంతీయ కార్యాలయంలో జరిగిన సన్నాహక సమావేశం ఆమోదించింది. ఈ మహా ధర్నా కార్యక్రమం కరపత్రాలను ఏపీటీఎఫ్ సీనియర్ నాయకులు, రిటైర్డ్ టీచర్ షేక్ బద్రుద్దీన్, ఉపాధ్యాయులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఏపీటీఎఫ్ మండల అధ్యక్షులు ఎం ఎం కుద్దూస్ మాట్లాడుతూ పెండిం గ్లో ఉన్న డిఏ బకాయిలు తక్షణమే చెల్లించాలని, సరెండర్ లీవ్



ఎన్ క్యాష్ మెంట్ బిల్స్ రెండు సంవత్సరాల క్రితమే పాసైనప్పటికీ ఇప్పటివరకు చెల్లింపులు జరగలేదన్నారు. సదరు డబ్బులకు గత ఆర్థిక సంవత్సరమే ఆదాయపు పన్ను చెల్లించడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఏపీటీఎఫ్ కార్యదర్శి ఎం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఏపీ జి ఎల్ ఐ, పీఎఫ్ రుణాలు చెల్లింపులు గత ఆరు నెలలుగా ఆగిపోయాయని, మదుపు చేసుకున్న సొమ్ము అవసరా లకు ఉపయోగపడటం లేదన్నారు. ఈ ఆర్థిక ఇబ్బందులకు తోడు జీవో 117 తో పాఠశాల విద్యారంగం కుదేలైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో రిటైర్డ్ టీచర్ హబీబ్, ఏపీటీఎఫ్ గౌరవాధ్యక్షులు బి ఉదయ భాస్కర్, వెంకటరత్నం,, కే నరసింహా రావు, ఏ శ్రీనివాసరావు, జి శివరామకృష్ణ, డి రమేష్, మేక శ్రీనివాసరావు, నూరుద్దీన్, బాలకృష్ణ, తదితర ఏపీటీఎఫ్ సభ్యులు పాల్గొన్నారు.

# దేశంలో విద్యా విధానాల సంస్కరణలకు పునాది మౌలానా అబుల్ కలాం : మొహమ్మద్ నసీర్



గుంటూరు, మేజర్ న్యూస్ : జాతీయ విద్యా దినోత్సవం, మౌలానా అబుల్ కలాం ఆజాద్ జయంతి సందర్భంగా సందర్భంగా గుంటూరు తూర్పు నియోజకవర్గం టీడీపీ కార్యాలయంలో ఆ మహనీయుని చిత్రపటానికి పూలమాలవేసి మైనార్టీ నాయకులతో కలిసి నివాళులర్పించిన గుంటూరు తూర్పు నియోజకవర్గం ఇంచార్జ్ మొహమ్మద్ నసీర్ ఈ సందర్భంగా నసీర్ మాట్లాడుతూ విద్యావేత్త, స్వాతంత్ర సమరయోధుడు, మేధావేత్త దేశంలో విద్యా విధానాల సంస్కరణల కు పునాది వేసిన మౌలానా అబుల్ కలాం ఆజాద్ గారి జయంతిని జాతీయ విద్యా దినోత్సవంగా జరుపుకోవడం గర్వకారణం అని స్వతంత్ర భారతదేశనికి విద్యాశాఖ మంత్రిగా సుదీర్ఘ కాలం పాటు పనిచేశారని దేశంలో ఎన్నో విద్యా సంస్థలను మెడికల్ కాలేజీలను, ఇంజనీరింగ్ సంస్థలను నిర్మించడంలో అబుల్ కలాం గారి కృషి ఎంతో ఉందని ప్రతి ఒక్క విద్యార్థి ఆయన స్ఫూర్తితో ఆయన అడుగుజాడల్లో నడవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మైనారిటీ అధ్యక్షులు పఠాన్ జమీర్, హుస్సేన్, నాయబా, హఫీజ్, ఆన్వర్ మున్వర్, ఖలీల్, రెహమాన్, ఖుద్దూస్ తదితరులు పాల్గొన్నారు.

# 15న విజయవాడలో జరిగే ప్రజా రక్షణ బేరి బహిరంగ సభను జయప్రదం చేయండి

పెదకాకాని మేజర్ న్యూస్ : సిపిఎం ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై ప్రజారక్షణభేరి, ఆటో ప్రచార జాత సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై.నేతాజీ శనివారం ప్రారంభించారు. ప్రచార జాత పెదకాకాని, కొప్పురావూరు, వెనిగండ్ల, అగతవర పాడు, గడ్డిపాడు, తక్కెళ్ళపాడు, ఉప్పలపాడు, వెంకట కృష్ణాపురం, గొళ మూడీ, నంబూరు గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భం గా నేతాజీ మాట్లాడుతూ ఈనెల 15వ తేదీన ప్రజా సమస్యలపై విజయవాడ సింగ్ నగర్ మాకి నేని బసవ పున్నయ్య గ్రౌండ్ లో జరిగే బహిరంగ సభలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం



చేయాలని పిలుపునిచ్చారు. ఈ సభకు సిపిఎం ఆల్ ఇండియా కార్యదర్శి సీతారాం ఏచూరి, పోలేట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు, డి. రమాదేవి, బాబురావు తదిత రులు మాట్లాడుతారని తెలిపారు. ఈ సభలో ప్రజలు, కార్మికులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలనిఅన్నారు. కార్యక్రమంలో సిపిఎం నంబూ రు శాఖ కార్యదర్శి, ఎం.శ్రీనివాసరావు, జొన్నల అప్పిరెడ్డి,కే. సత్యనారాయణ, బి.సాంబయ్య కే.రాఘవయ్య,ఏ.నాగేశ్వరావు, జె రాజలక్ష్మి,, నాగయ్య గోపి తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు నాయకత్వంతోనే భవిష్యత్‌కు గ్యారెంటీ - కోవెలమూడి రవీంద్ర



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయకత్వంతోనే ఆంధ్రప్రదేశ్ ప్రజల భవిష్యత్‌కు గ్యారెంటీ అని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర (నానీ) తెలిపారు. శనివారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గం 28వ డివిజన్ సీతమ్మ కాలనీలో బాబుతో భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా టీడీపీ మినీ మేనిఫేస్టోను ప్రజలకు వివరించారు. అనంతరం ఏర్పాటు చేసిన రచ్చబండ కార్యక్రమంలో కోవెలమూడి రవీంద్ర (నానీ) మాట్లాడుతూ.... పేదలను సంపన్నులను చేసే బాధ్యత చంద్రబాబు దేనని తెలిపారు. పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆడబిడ్డ నిధి కింద 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు నెలకు రూ.1500 అందిస్తామని, తల్లికి వందనం పేరున ఇంటిలో ఎంతమంది పిల్లలుంటే అంత మందికి సంవత్సరానికి రూ.15 వేలు ఇస్తామని చెప్పారు. అన్నదాత పథకం కింద ప్రతిరైతుకు రూ.20 వేలు ఆర్థికసాయం ఉంటుంద న్నారు. రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలు వైసీపీ పాలనలో చిన్నాభిన్నమయ్యాయ న్నారు. తప్పుడు హామీలతో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం ప్రజలకు మోసంచేస్తోందని ఆరో పించారు. వైసీపీ ప్రభుత్వం చంద్రబాబుపై అక్రమ కేసులు బనాయించి ప్రజలకు దూరం చేయాలన ఎకుంటోందన్నారు. రానున్న ఎన్నికల్లో దీనికి తగిన మూల్యం చెల్లించు కుంటుందని తెలిపారు. ప్రజలు గట్టిగా గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నార న్నారు. ఈ కార్యక్రమంలో తెల్లగొర్ల అప్పారావు, సింహాద్రి కనకాచారి, కసుకుర్తి హనుమంతరావు, జనసేన నాయకులు మామిడి రామారావు, జనార్దన్ రావు, గద్దె వెంకటేశ్వరావు, కిరణ్, ప్రసాద్ టీడీపీ నేతలు శివాజీ,శివ, ప్రసాద్, చిరంజీవి, మాధవ్ రావు, కొండలు, నల్లూరి శ్రీనివాస్, సాయి, తేజ, HV శ్రీను, చిట్టి బాబు, జాన్, రవి, నాగుల్ మీరా, సుధాకర్, రాఘవ, దారు నాయక్, మన్నవ సుబ్బారావు,నిమ్మల శేషయ్య,మద్దిరాల మ్యాని, కార్పొరేటర్లు కొమ్మినేని కోటేశ్వరరావు, ఈరంటి వర ప్రసాద్,వేములపల్లి శ్రీరామ్ ప్రసాద్, మానం శ్రీనివాస్, అడక శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య కార్మికులకు నూతన వస్త్రాలు పంపిణీ

తెనాలి రూరల్,మేజర్ న్యూస్ : పారిశుధ్య కార్మికులకు నూతన వస్త్రాలు పంపిణీ చేయడం హర్షణీయమని పంచాయతీ కార్యదర్శి సూరపనేని కల్పన,ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఉన్నం ధర్మరావు మాదిగ పేర్కొన్నారు. రూరల్ మండలం కొలకలూరు గ్రామానికి చెందిన నసీమ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు,బీజేపీ జిల్లా ఆర్టిఐ సెల్ కన్వీనర్ కాలిశెట్టి రమేష్ సతీమణి నసీమ 6వ వర్ధంతి సందర్భంగా కొలకలూరు గ్రామ పంచాయతీలో పని చేసే పారిశుద్ధ్య కార్మికులకు కార్యదర్శి కల్పన,ఎమ్మార్పీఎస్ నాయకులు



ధర్మరావు చేతుల మీదగా శనివారం నూతన వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శి కల్పన మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులకు నూతన వస్త్రాలు పంపిణీ చేయడం హర్షణీయమన్నారు. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు ఉన్నం ధర్మరావు మాదిగ మాట్లాడుతూ గ్రామానికి రమేష్ చేసే సేవలు మరువలేమని,తన సతీమణి నసీమ జ్ఞాపకార్థంగా ప్రతి ఏటా సేవ కార్యక్రమాలు చేస్తారని,పారిశుద్ధ్య కార్మికులకు వస్త్రాలు పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమం లో పినపాటి మల్లికా,బండి చంద్రమోహన్,కాలిశెట్టి వెంకటేశ్వరరావు, కొచ్చెర్ల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# నియోజకవర్గ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

## మాజీ ఎమ్మెల్యే సంగం డైరీ చైర్మన్ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్



పెదకాకాని మేజర్ న్యూస్ : పొన్నూరు నియోజకవర్గ ప్రజలకు మాజీ ఎమ్మెల్యే సంఘం డైరీ చైర్మన్ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు శనివారం ఆయన మాట్లాడుతూ ప్రజలు దీపావళి పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు పండుగ ప్రతి ఇంట శోభ కాంతులతో వెల్లివిరియాలని కోరుకున్నారు దీపావళి టపాసులు కాల్చే సమయంలో ప్రత ఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ముఖ్యంగా చిన్న పిల్లలు ఉన్నవారు జాగ్రత్తలు తీసుకుంటూ, పెద్ద వారి పర్యవేక్షణలోనే టపాసులు కాల్చాలని తెలియచేశారు.

# దీపావళి శుభాకాంక్షలు తెలిపిన రాము



గుంటూరు రూరల్, మేజర్ న్యూస్: గుంటూరు జిల్లా ప్రజలకు జీడీసీసీ బ్యాంకు చైర్మన్ అర్.సీతారామాంజనేయులు (లాలుపురం రాము) దీపావళి శుభాకాంక్షలు ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలం దరూ సుఖ సంతోషాలతో.. తెలుగు సాంప్రదాయాలు గౌరవిస్తూ పండుగ జరుపుకోవాలని సూచించారు. దీపావళి పండగ అందరి జీవితాల్లో కొత్త వెలుగులు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా బ్యాంకు అధికారులు, సిబ్బందికి, ఖాతాదారులకు రాము శుభాకాంక్షలు తెలిపారు.

# చంద్రమోహన్ నటన సజీవం: మా-ఏపి వ్యవస్థాపకుడు దిలీప్ రాజా




తెనాలిరూరల్,మేజర్ న్యూస్:చంద్రమోహన్ నటన సినీ చరిత్రలో ఎప్పటికీ సజీవమేనని మూవీ ఆర్టిస్ట్స్ అసోసియేషన్ ఆంధ్ర ప్రదేశ్ వ్యవస్థాపకుడు,సినీ దర్శకుడు దిలీప్ రాజా అన్నారు. లెజెండరీ నటుడు చంద్రమోహన్ మరణం సందర్భంగా స్తానిక మా-ఏపి కార్యాలయంలో శనివారం సంతాప సభ జరిగింది. సమావేశానికి నటుడు వేమూరు విజయభాస్కర్ అధ్యక్షత వహించారు. పదహారేళ్ల వయసు చిత్రంతో శ్రీదేవి నటిగా ఎదగటానికి చంద్రమోహన్ నటించిన అమాయకుడు పాత్ర ఎంతగానో దోహదపడిందని దిలీప్ రాజా తెలిపారు. ఎందరో స్టార్ హీరోయిన్ లు చంద్రమోహన్ సరసన నటించిన అనంతరమే స్టార్ డంకు చేరుకున్నారని ఆయన పేర్కొన్నారు. చంద్రమోహన్ మరణం పట్ల మా-ఏపి తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తున్నట్లు ఆయన చెప్పారు. సినిమా ఇండస్ట్రీలో ఎక్కడా బ్లాక్ మార్క్ వేయించుకొని క్రమశిక్షణగల నటుడు చంద్రమోహన్ అని మా ఏపి సంయుక్త కార్యదర్శి మిలటరీ ప్రసాద్ అన్నారు. కార్యక్రమంలో ముందుగా చంద్రమోహన్ చిత్రపటానికి నటుడు అమీర్ చౌదరి,రాయుడు తదితరులు నివాళులు అర్పించారు. మా ఏపి సభ్యులు బెల్లంకొండ వెంకట్, షేక్ రఫీ,ఆలియా,సెవ్వ అరుణ కుమారి, కృష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చంద్రమోహన్ మృతి తెలుగు సినీ పరిశ్రమకు తీరని లోటు

గుంటూరు, మేజర్ న్యూస్ : తెలుగు సినీ నటుడు చంద్రమోహన్ మరణం తెలుగు సినీ పరిశ్రమకు తీరని లోటనీ గుంటూరు నగరంలోని పలు సాంస్కృతిక కళా సమస్త లనిర్వాహకులు శనివారం సంతాపం తెలిపారు. కథానాయకుడు తో పాటు సినిమాల్లో వివిధ రకాల పాత్రలు పోషించి కళామతల్లి ముద్దుబిడ్డక పేరు తెచ్చుకున్నారని అన్నారు. చంద్రమోహన్ అరుదైన నటుడని కృష్ణంరాజు కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపకులు జొన్నలగడ్డ శ్రీరామ శాస్త్రి అన్నారు. ఒక ప్రకటనలో సంతాపం తెలిపారు. 1978వ సంవత్సరములో తమ సంస్థ చంద్రమోహన్ ను గుంటూరులో సత్కరించిందని ఆయన గుర్తు చేసుకున్నారు. తెలుగు సినీ పరిశ్రమ ఉన్నంతవరకు చంద్రమోహన్ పోషించిన పాత్రలు సజీవంగా ఉంటాయని పేర్కొన్నారు. యు వి వి యువ కళావాహిని అధ్యక్షులు వెచ్చా కృష్ణమూర్తి చంద్రమోహన్ మృతికి




తీవ్ర సంతాపం తెలిపారు. తెలుగు సినిమా పరిశ్రమలో ఎక్కువ చిత్రాల్లో నటించి కీర్తి గురించారని ఆయన అన్నారు. చంద్రమోహన్ ప్రతి పాత్రలో ప్రత్యేకతను చూపిస్తూ తెలుగు ప్రజల హృదయాల్లో ప్రత్యేక స్థానం సంపాదించారని అక్కినేని అభిమాన సంస్థల అధ్యక్షులు పరమాత్ముని సూరిబాబు అన్నారు దీంతోపాటు జిల్లాలోని పలు కళావాహి సంస్థలు చంద్రమోహన్ మృతికి తమ సంతాపం తెలిపారు.

## దీపావళి శుభాకాంక్షలు తెలిపిన మేయర్



గుంటూరు, మేజర్ న్యూస్ : గుంటూరు నగర ప్రజలు దీపావళి పండుగ ను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని గుంటూరు నగర మేయర్ కావటి శివనాగ మనోహర్ నాయుడు శనివారం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దీపావళి టపాసులు కాల్ చెయ్ సమయంలో ప్రతి ఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకోవా లని కోరారు. ముఖ్యంగా చిన్న పిల్లలు ఉన్నవారు జాగ్రత్తలు తీసుకుంటూ, పెద్ద వారి పర్యవేక్షణలోనే టపాసులు కాల్చాలని తెలియచేశారు.

## నియోజకవర్గ ప్రజలకు దీపావళి శుభాకాంక్షలు

### తాడికొండ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి



తుళ్లూరు మేజర్ న్యూస్ : తాడికొండ నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు శనివారం ఆమె మాట్లాడుతూ ప్రజలు దీపావళి పండుగ ను ఆనందోత్సాహాలతో జరుపుకోవా లని ఆకాంక్షించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, దీపావళి పండుగ ప్రతి ఇంట శోభ కాంతులతో వెల్లి విరియాలని కోరుకున్నారు దీపావళి టపాసులు కాల్చే సమయంలో ప్రత ఒక్కరూ తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ముఖ్యంగా చిన్న పిల్లలు ఉన్నవారు జాగ్రత్తలు తీసుకుంటూ, పెద్ద వారి పర్యవేక్షణలోనే టపాసులు కాల్చాలని తెలియచేశారు.

## విజ్ఞాన్స్ యూనివర్సిటీలో వైభవంగా 'ఉద్భవ్-2కే23'




గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో జాతీయ స్థాయి మేనేజ్‌మెంట్ మీట్ 'ఉద్భవ్-2కే23' వేడుకలను శనివారం వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కైజెన్( కీ టు ఆంబీషియస్ అండ్ ఇంటెలెక్చుయల్ జోన్ ఆఫ్ ఎక్సలెన్స్ ఫర్ నోవల్టీ), డిపార్ట్‌మెంట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ విభాగం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆదిత్య బిర్లా ఫైనాన్స్ లిమిటెడ్ సౌత్ రిస్క్ హెడ్ ఎస్.సాయి సునీల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం సాయి సునీల్ మాట్లాడుతూ ప్రపంచ దేశాలన్నింటిలోకి ఎకానమి పరంగా అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న దేశం మనదేనని పేర్కొన్నారు. మరికొన్ని రోజుల్లో మన దేశం 5 ట్రిలియన్ ఎకానమీ రేటును సాధించి మూడవ అతి పెద్ద ఎకానమీ కలిగిన దేశంగా నిలుస్తామని తెలియజేసారు. ఇదే వృద్ధి ఇలాగే కొనసాగితే అతి త్వరలోనే మనదేశం అభివృద్ధి చెందిన దేశంగా నిలుస్తుందన్నారు. కార్యక్రమానికి మరో ముఖ్య అతిథిగా హాజరైన ఆటిట్యూడ్ పాజిటివ్ బిహేవియ ర్ మేనేజ్‌మెంట్ ట్రైనింగ్ సొల్యూషన్స్ ఫౌండర్ డైరక్టర్ డాక్టర్ డీవీ రమణ మూర్తి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఎప్పటికప్పుడు మారుతున్న పరిస్థితు లకు అనుగుణంగా నైపుణ్యాభివృద్ధితోనే జీవితంలో మంచి ఉపాధిని, ఉన్నత స్థానాలను పొందగలరని తెలిపారు. నెట్‌వర్కింగ్, కొలాబరేషన్, డెసిషన్ మేకింగ్, లీడర్‌షిప్ డెవలప్‌మెంట్ వంటి వాటిని విద్యార్థులు అభివృద్ధి చేసుకోవాలన్నారు. మరో ముఖ్య అతిథిగా హాజరైన టెక్ మహింద్ర హెచ్ఆర్, విజ్ఞాన్ పూర్వ విద్యార్థి బీ.అఖిల మాట్లాడుతూ విద్యార్థులందరూ కమ్యూనికేషన్ స్కిల్స్‌ను పెంచుకోవడంతో పాటు వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకోవాలన్నారు. సమయాన్ని సరైన రీతిలో వినియోగించుకోవడం అలవాటు చేసుకోవడం నేర్చుకోవాలన్నారు. ప్రతి విషయాన్ని ఇతరులతో పోల్చుకునే అలవాటును మానేయాలన్నారు. జీవితం ప్రారంభంలో సీటీసీ గురించి ఎక్కువ ఆలోచించకుండా వర్క్ మీద ఫోకస్ పెట్టాలన్నారు. వీలైతే సరికొత్త స్టార్టప్స్‌గానీ, ఎంటర్‌ప్రెన్యూర్స్‌గా ఎదగడానికి ప్రయత్నించాలన్నారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన ముఖ్య అతిథులను ఘనంగా సన్మానించారు. 'ఉద్భవ్-2కే23'లో భాగంగా నిర్వహించిన పలు పోటీల్లో సత్తాచాటిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను, మెమొంటోలను అందజేసారు. కార్యక్రమంలో ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎస్ కే బి ఎం పూర్వ విద్యార్థుల సమ్మేళనం

గుంటూరు రూరల్, మేజర్ న్యూస్: గుంటూరు నగరం ఏటి అగ్రహారం లోని ఎస్ కే బి ఎం మున్సిపల్ హైస్కూల్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం శనివారం ఘనంగా జరిగింది. పాఠశాలలో 1996-97 బ్యాచ్ విద్యార్థులు సందడి చేశారు. వారందరూ వాట్సఅప్ గ్రూప్ ద్వారా ఒక్కటైనారు. ఈ సందర్భంగా తమకు విద్యాబుద్ధులు నేర్పించిన ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. వారి ఆశీస్సులు తీసుకున్నారు. మిత్రులందరు కుశల ప్రశ్నలతో... తాము చదువుకున్న రోజులను గుర్తు చేసుకుని ఉత్సాహంగా గడిపారు. ఇలాగే ప్రతి ఏటా కలుసుకుందామని నిర్ణయించుకున్నారు. తమ గురువులైన మోహనరావు, సుశీల దేవి, సుహాసిని, సాంబి రెడ్డి, గోపాలరావు, శాంత కుమారి, ఎస్వీఎస్ రెడ్డి లను ఘనంగా సన్మానించారు. తమ పూర్వ విద్యార్థులతో కలవడం ఎంతో ఆనందంగా ఉందని ఈ సందర్భంగా ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమాన్ని పూర్వ విద్యార్థులు పర్యవేక్షించారు.






